

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 1 | జూన్ | 2025 | పేజీలు : 19


## కారులో... గందరగోళం





కవిత లేఖ నేపథ్యంలో పార్టీ శ్రేణుల్లో అయోమయం

అటో.. ఇటో ... ఎటూ తేల్చుకోలేక పోతున్న నేతలు, శ్రేణులు, ఉద్యమకారులు

బహిరంగంగా మాట్లాడేందుకు ముందుకు రాని పరిస్థితి

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, మే 31, మేజర్ న్యూస్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు కుమార్తె కవిత రాసిన లేఖ నేపథ్యంలో పార్టీ శ్రేణుల లో గందర గోళం నెలకొంది. పైకి ఏమీ మాట్లాడలేక పోతున్నామని, లోలోపల ఎటూ తేల్చుకోలేక పోతున్నామంటూ గుంభనంగా ఉంటున్నారు. లేఖలో వాస్తవాలు ఉండడంతో పలువురు సీనియర్ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారని జాగృతి నేతలు పేర్కొంటున్నారు. ముఖ్యంగా మిగతా 2లో..

### ప్రణాళిక ప్రభుత్వానిది

# ఆచరణ అధికారులది

సమన్వయంతోనే పుష్కరాల నిర్వహణ విజయవంతం

పుష్కరాల నిర్వహణతో ప్రభుత్వానికి మంచి పేరొచ్చింది

ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విస్తృత ప్రచారం చేసింది

జిల్లా యంత్రాంగం 12 రోజులు 24 గంటలు నిర్విరామంగా కష్ట పడ్డారు

సరస్వతి పుష్కరాల డే ఆఫ్ థాంక్స్ కార్యక్రమంలో మంత్రి దిద్దుళ్ల శ్రీధర్ బాబు

సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్ ,ఎస్పీ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మే 31 మేజర్ న్యూస్: ప్రణాళిక ప్రభుత్వానిది ఆచరణ అధికారులదనిఅధికారులు సమగ్ర కార్యాచరణతో నిర్విరామంగా కృషి చేయడం వల్లే సరస్వతి పుష్కరాలు విజయవంతం అయ్యాయని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దిద్దుళ్ల శ్రీధర్ బాబు అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన జరిగిన సరస్వతి మిగతా 2లో..

## మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ



2 లో

జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోయిన 8 మంది మావోలు

మావోల ఉద్యమానికి ప్రజా మద్దతు కరువైంది

మావోల హింసకు చోటు లేదని ఎస్పీ శబరిష్ వెల్లడి

స్వచ్ఛందంగా లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని మావోలకు ఎస్పీ సూచన

లొంగిపోయిన మావోలకు తక్షణ ఆర్థిక చేయూత కింద ఒక్కొక్కరికి 25 వేలు అందజేత

## పాలకుర్తిలో తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిష్ఠాపన లొల్లి

కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు చేసి గాయపరిచారు

వెంటనే దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ ఝాన్సీరెడ్డి

ధ్వంసమైన విగ్రహ వేదికను పరిశీలించిన ఝాన్సీ రెడ్డి

ఎసిపిని కలిసిన ఝాన్సీరెడ్డి

బిఆర్ఎస్ నేతలపై ఫిర్యాదు

8 లో




# ప్రణాళిక ప్రభుత్వానిది ఆచరణ అధికారులది

మొదటి పేజీ తరువాయి..

పుష్కరాలు డే ఆఫ్ థాంక్స్ కార్యక్రమంలో శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పుష్కరాలు ఘనంగా నిర్వహించాలన్న ముఖ్యమంత్రి అలోచన మేరకు జిల్లా యంత్రాంగం 12 రోజులు 24 గంటలు నిర్విరామంగా కష్ట పడ్డారని తెలిపారు. క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో పనిచేస్తేనే అది అమలు అవుతుందని నిరూపించారని, పుష్కరాల వల్ల ప్రభుత్వానికి మంచి పేరు వచ్చినట్లు తెలిపారు. రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని సరస్వతి పుష్కరాల' నిర్వహణను ప్రభుత్వం ఒక సవాలుగా తీసుకుని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం 40 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. పుష్కరాల నిర్వహణ అంత తేలిక కాదని, ఏ చిన్న పొరపాటు జరిగినా, నిర్లక్ష్యంగా ఉన్నా జరిగే నష్టం అంతా ఇంతా కాదని పేర్కొన్నారు. శాసనమండలి ఎన్నికల కోడ్ అమల్లో ఉందని పనులు చేయడానికి ఆటంకం ఏర్పడినా ఇంజినీరింగ్ అధికారులు పనులను పూర్తి చేశారని అభినందించారు. ఒక టీం వర్క్ లా పనిచేసి పుష్కరాలను అత్యంత విజయవంతంగా నిర్వహించారని హర్షం వ్యక్తం చేశారు. సుమారు 30 లక్షల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శించుకున్నారంటే అందుకు కారణం అధికారులే అని, మీరు పడిన శ్రమ మీరు చూపిన చొరవ విజయానికి కారణం అయ్యాయన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ మార్గ నిర్దేశనంలో 33 శాఖలకు చెందిన అటెండర్ నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారి వరకూ ప్రతి ఒక్కరూ మూడు నెలలు చాలా కష్టపడ్డారని, పుష్కరాలను విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.తెలంగాణలో తొలిసారిగా కాశీ పండితుల చేతుల మీదుగా ప్రతి రోజు సాయంత్రం నిర్వహించిన ''సరస్వతి నవరత్న మాలా హారతి'' కార్యక్రమం మొత్తం పుష్కరాలకే ప్రధాన ఆకర్షణగా నిలిచిందన్నారు. మీడియా మిత్రుల సహకారం ఈ రోజు ప్రత్యేకంగా





చెప్పుకోవాలని, ఎప్పటి కప్పుడు పుష్కరాలకు సంబంధించిన సమాచారాన్ని భక్తులకు తెలియజేసి విజయవంతంగా కావడంలో కీలక పాత్ర పోషించారని అభినందించారు.ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా మిత్రులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ప్రమాదంలో మరణించిన కొమరవెల్లి గ్రామస్థులకురూ.లక్ష ఎక్సగ్రేషియా ప్రకటించారు. అలాగే వడదెబ్బకు గురై మరణించిన పారిశుద్ధ్య కార్మికుని కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ జిల్లా యంత్రంగా ఆశాంతం కష్టపడి పనిచేసి సరస్వతి పుష్కరాలను విజయవంతం చేసినట్లు తెలిపారు. సరస్వతి పుష్కరాలను బ్రహ్మాండంగా నిర్వహించిన యంత్రాంగం కృషి చేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసి విజయానికి తోడ్పడ్డారని తెలిపారు.వర్షం వచ్చినా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తక్షణమే సౌకర్యాలు కల్పించారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా యంత్రాగానికి ధన్యవాదాలు తెలిపారుప్రయోగరాజ్ ను తలపించే విధంగా కాళేశ్వరంలో పుష్కరాలు ఎంతో అద్భుతంగా జరిగాయని ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ 12 రోజులపాటు సరస్వతి పుష్కరాలను అత్యంత విజయవంతంగా నిర్వహించామని ప్రతి ఒక్కరిని అభినందించారు. రోజురోజుకు భక్తులు రద్దీ పెరిగిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా నిర్వహించామన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు తెలిపారు. కాళేశ్వరం చిన్న గ్రామమైనప్పటికీ 30 లక్షలు కంటే ఎక్కువ మంది భక్తులు భక్తులు వచ్చిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. ప్రతి ఒక్కరి కాంట్రిబ్యూషన్ 12 రోజులు రేయింబవళ్ళు విధులు నిర్వహించారని అన్నారు. పుష్కరాలు ముందు పుష్కరాలు తర్వాత పారిశుధ్య కార్యక్రమాలు ఎంతో ప్రాధాన్యమని ఆయన తెలిపారు. విద్యుత్ శాఖ ఎలాంటి అంతరాయం లేకుండా 24₹7 నిరంతరం విద్యుత్ అందించారని అభినందించారు. వర్షాలు వచ్చి రాత్రి సమయంలో విద్యుత్ అంతరాయం ఏర్పడిన 30 నిమిషాల్లో విద్యుత్ సేవలు పునరుద్ధరించారని అభినందించారు. సింగరేణి రెస్క్యూ సిబ్బంది, ఎన్డీఆర్ ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, మెడికల్ సిబ్బంది వడదెబ్బ నుండి భక్తులను కాపాడారని తెలిపారు. పోలీస్ శాఖ వాహన రద్దీ పెరుగుతున్న క్రమంలో రాత్రికి రాత్రే పార్కింగ్ ఏర్పాటు చేసి ఉచిత షటిల్ బస్సులు ఏర్పాటు చేసి భక్తులను తరలించారని తెలిపారు. ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రి ఆదేశాలతో కార్యాచరణలతో ముందుకు వెళ్ళామని సీఎస్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, డైరెక్టర్ తదితరులు సలహాలు సూచనలు ఎంతగానో ఉపయోగపడ్డాయని ఆయన తెలిపారు. హైదరాబాద్ నుండి ప్రతిరోజు పర్యవేక్షణ చేశారని వారి సూచనలు విజయవంతానికి ఎంతగానో దోహదపడ్డాయని తెలిపారు.

**ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ**

సరస్వతి పుష్కరాలు 12 రోజులు నిర్విరామ కృషిచేసినట్లు తెలిపారు. అన్ని శాఖలు సమిష్టి కృషితో పుష్కరాలను విజయవంతమయ్యాయని తెలిపారు. గత రెండు మూడు నెలల నుంచి మనం ఎన్నో అంచనాలను పెట్టుకుని చేయడం వల్ల పుష్కరాలు విజయవంతమైనట్లు తెలిపారు. ఎన్నో చాలెంజెస్ వచ్చాయని పుష్కరాలు విధులు ఎంతో సంతృప్తిని ఇచ్చాయని అన్నారు. ప్రతిరోజు ఒక ఛాలెంజ్ గా తీసుకొని ముందుకు వెళ్ళామన్నారు. పార్కింగ్ సమస్య వచ్చిందని వర్షాలు వల్ల ఇబ్బంది వచ్చినా ఎలాంటి ఇబ్బంది లేకుండా పునరుద్ధరణ పనులు చేసినట్లు తెలిపారు.విధులు నిర్వహించిన ప్రతి ఒక్కరికి సెల్యూట్ చేస్తున్నానని తెలిపారు. 24 గంటలు కష్టపడి వర్షం వచ్చినా ఎండ తీవ్రత వల్ల భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సమన్వయంతో విధులు నిర్వహించారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేసిన తెలిపారు. అనంతరం పుష్కరాల విధులు నిర్వహించిన జిల్లా అధికారులను, సిబ్బందిని శాలువా, మెమెంటో తో అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఆర్టీసీ వరంగల్ ఆర్ ఎం విజయభాను,డిపిఆర్వో శ్రీనివాస్, ఆర్డిఓ రవిందర్,ఏఎస్పి నరేష్ జిల్లా అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.













# కారు లో... గందరగోళం

మొదటి పేజీ తరువాయి..

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ , ఎస్సీ వర్గీకరణ అంశం, సభ కు మళ్లీ పాత వారినే ఇన్ చార్జ్ లుగా నియమించారని, వాళ్లు పాత పద్ధతిలో తెలంగాణ ఉద్యమ కారులకు సముచిత స్థానం కల్పించలేదని స్పందన కొన్ని నియోజవకవర్గాలల్లో వచ్చిందని, వక్స్ బిల్లు మీద మాట్లాడక పోవడడం పై లేఖలో కవిత ప్రస్తావించారని జాగృతి నేతలు ఉమ్మడి జిల్లా వ్యాప్తం గా విస్తృతంగా ప్రచారం చేస్తుండడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అటూ పార్టీలో ను ఇటు ప్రతి పక్ష పార్టీలలోను, వివిధ వర్గాల మధ్య విస్తృతంగా చర్చలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో అది నుంచి పార్టీలో పని చేస్తున్న పార్టీ నేతలు, ఉద్యమకారులు గందర గోళంలో ఉన్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. మ రో వైపు ఉమ్మడి జిల్లా లో కవిత ద్వారా పదవులు పొందిన వారు కవిత అనుచరులుగా కొనసాగుతున్న నాయ కులు, కార్య కర్తలు సైతం ఎటూ తేల్చుకోలేక గుంభనంగా ఉంటున్నారు. అది నుంచి పార్టీ లో పని చేస్తున్న పార్టీ నేతలు, ఉద్యమ కారులు అయోమయంలో ఉన్నారు. చోటు చేసుకుంటున్న పరిణామాల పై ఉమ్మడి జిల్లాలో ప్రతి ఒక్కరూ అసక్తిగా గమనిస్తున్నారు. అయితే జాగృతి లో పని చేస్తున్న కవులు, కళాకారులు మాత్రం కవిత కు మద్దతు గా మా బలం, మా ధైర్యం, మా నమ్మకం కవితక్క అంటున్నారు. ఉద్యమ సమయం నుండి కవిత ఆధ్వర్యంలో నడుస్తున్న జాగృతి శ్రేణులు సైతం ఏం జరుగుతుందో నంటూ అసక్తిగా ఎదురు చూస్తున్నారు.

**అటో... ఇటో ..ఎటూ తేల్చుకోలేక...**

కవిత లేఖ నేపథ్యంలో పార్టీ శ్రేణులు ఎవరూ బయటికొచ్చి మాట్లాడకున్నప్పటికి లేఖలోని అంశాలను జాగృతి నేతలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ముఖ్యంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశం ప్రస్తావించకపోవడం, ఎస్సీ వర్గీకరణ అంశం పైనా మాట్లాడకపోవడం, బీఆర్ఎస్ ఆవిర్భావ సభ కు మళ్లీ పాత వారినే ఇన్ చార్జ్ లుగా నియమించారని, వాళ్లు పాత పద్ధతిలో తెలంగాణ ఉద్యమ కారులకు సముచిత స్థానం కల్పించలేదని స్పందన కొన్ని నియోజకవర్గాల నుండి వచ్చిందని, వక్స్ బిల్లు మీద మాట్లాడక పోవడం , ధూం ధాం కార్యకర్తలను ఆకట్టుకోవటంలో విఫలమయ్యారనే అంశాల పై లేఖ లో ప్రస్తావిం చడం పై పలువురు సినియర్ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో సైతం కవిత బహిరంగ వేదికల పై ఉద్యమకారులకు సముచిత ప్రాధాన్యత దక్కలేదంటూ తాము అనేక సార్లు ప్రస్తావించిన ఆంశాలకు మద్దతు పెరుగుతుందని జాగృతి నేతల పేర్కొంటున్నారు. ఉద్యమకారులు సైతం కవితకు ఇప్పటికి మద్దతుగా ఉన్నామని అంతర్గతంగా చెబుతున్నప్పటికి బహిరంగంగా మాట్లాడేందుకు ఇప్పటికైతే ముందుకు రావ డం లేదు. గత ఏడాది జాగృతి కమిటీలు రద్దు చేయగా కొత్త కమిటీల కోసం ఉత్సాహంగా ఎదురు చూస్తున్న పలువురు కవిత వైపే తామున్నామంటూ చెబుతున్నప్పటికి బహిరంగంగా చర్చించేందుకు ముందుకు రాకపోవడం గమనార్హం.



## సీజనల్ వ్యాధుల పట్ల

## ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

**పంచాయతీ కార్యదర్శి - కోడెపాక నరేష్**

**ఎలుకుర్తి హవేలీలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన**

గీసుగొండ మే 31 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఎలుకుర్తి హవేలి గ్రామంలో పంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రజ్వల్ స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో సిగ్మా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి కోడపాక నరేష్ మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రభలే సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజ్వల్ స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో సిగ్మా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.వైద్యశిబిరంలో 150 మంది పాల్గొని ఉచితంగా రక్త,మూత్ర పరీక్షలు, థైరాయిడ్,బిపి,షుగర్ పరీక్షలు చేయించుకు న్నారని, వారికి ఉచితంగా మందులు అందజేసినట్లు తెలిపారు. కార్యక్ర మంలో ప్రజ్వల్ సంస్థ ఏరియా మేనేజర్ అయేషా,ఆయుర్వేదిక్ డాక్టర్ రాజు,సిగ్మా హాస్పిటల్ జనరల్ ఫిజీషియన్ శ్రీనివాస్,సిగ్మా హాస్పిటల్ బృందం,ప్రజ్వాల్ సంస్థ బృందం పాల్గొన్నారు.

## సరస్వతి పుష్కరాలలో

## పారిశుద్ధ కార్మికుల సేవలు కొనియాడలేనివి

**గ్రామ యువకుడు చెమ్మాల సుధీర్**



కాళేశ్వరం మే 31(మేజర్ న్యూస్ సూర్య): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో జరిగిన సరస్వతీ పుష్కరాలకు లక్షలాదిమంది భక్తులు తరలివచ్చినారు. రోజు రోజుకి చెత్తాచెదారం పేరుకుపోయి ఉన్న ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ వచ్చిన భక్తులకు, గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పుష్కరాలలో కాళేశ్వరం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికుల సేవలు చేసినందుకు గాను గ్రామానికి చెందిన చెమ్మల సుధీర్ గ్రామపంచాయతీ సిబ్బందికి పంచాయతీ కార్యదర్శి ని సన్మానించడం జరిగింది. అలాగే పారిశుధ్య కార్మికులకు 15 మందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది,వీరు మాట్లాడుతూ మీ సేవలు అమూల్యమైనవి ఇలానే మన గ్రామాన్ని కాపాడుకుంటూ ఉంటు మీ సేవలు మన గ్రామానికి అందిస్తూ ఉండాలి అని తెలపటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిత్రుడు లేతకరి రవి పాల్గొన్నారు.



# రైతు సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

రేగొండ,మే 31, మేజర్ న్యూస్ (సూర్య) : రైతు సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు,అన్నదాతల అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి





ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, రైతులు ఆధునిక వ్యవసాయ విధానంలో ఉత్పత్తి పెంచుకొని ఆదాయం పొందాలని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పంటల మార్పిడి చేసి అత్యధిక దిగుబడులు పొందాలని సూచించారు. భూసారాన్ని కాపాడటం కొరకు సేంద్రీయ పద్ధతిలో లాభసాటి వ్యవసాయాన్ని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్వేతా, పిఎసిఎస్ చైర్మన్ విజ్ఞన్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, పున్నం రవి, పట్టెం శంకర్, రవీందర్ పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## 108 లో ప్రసవం....

# తల్లి ,బిడ్డ క్షేమం

కాటారం(మహా ముత్తారం), మే 31, మేజర్ సూర్య న్యూస్: పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళను 108 అంబులెన్స్ లో దవఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలోనే ప్రసవించిన సంఘటన మహా ముత్తారం మండలంలో చోటుచేసుకుంది. అంబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ చంటి తెలిపిన వివరాల ప్రకారం. మహా ముత్తారం మండలం పీకే స్తంభంపల్లి గ్రామానికి చెందిన ఆర్గా సుమలత (21) శనివారం ఉదయం పురటి నొప్పులు వస్తుండడంతో ఆమె భర్త సుమన్ 108 కు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న సిబ్బంది ఆమెను వంద పడకల ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే రాగానే నొప్పులు ఎక్కువ కావడంతో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ చంటి, పైలెట్ రాజు



సహకారంతో ప్రసవం చేశారు. సుమలత మగ బిడ్డకు జన్మనివ్వగా, తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని, మెరుగైన వైద్యం కోసం జిల్లాలోని వంద పడకల ఆసుపత్రిలో అడ్మిన్ చేసినట్లు తెలిపారు. తల్లి బిడ్డ ప్రాణాలను కాపాడిన 108 సిబ్బందికి సుమలత భర్త సుమన్, వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పొగాకు రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దాం

**ములుగు జూనియర్ సివిల్ జడ్జ్ గుంటి జోష్న**

ములుగు, సూర్యప్రతినిధి మే 31 (మేజర్ న్యూస్): పొగాకు రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని ములుగు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ గుంటి జ్యోష్న అన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాలను అనుసరించి ములుగు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యర్యంలో శనివారం ములుగు జిల్లా కోర్టు ఆవరణలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిదిగా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గుంటి జ్యోష్న మాట్లాడుతూ పొగాకు సేవించడం ఆరోగ్యానికి హానికరమని, వీటిలో దూమాపానం చెయ్యని వారు (సెకండ్ హ్యాండ్ స్మోక్ ) కుడా పొగ పిలవడం వలన వారి ఆరోగ్యం పై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని, అలాగే సిగరెట్లు, హుక్కా, ఎలక్ట్రానిక్ సిగరెట్లు, పొగాకు నమలడం మరే ఇతర పొగాకును సేవించడం ద్వారా ఆరోగ్యం దెబ్బతింటుందని ఈ సందర్భంగా న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికీ, పోలీసులకు, కక్షిదారులకు పొగాకు రహిత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సి హెచ్. వేణుగోపాలచారీ,



ప్రధాన కార్యదర్శి రంగోజు బిక్షపతి,న్యాయవాదులు కొండి రవీందర్, రంగోజు సూర్యం, మన్సూర్ అలీ, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామి దాస్ మరియు కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, కక్షి దారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం, గ్రామసభల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు**

**వనమహోత్సవం నిర్వహణకు సిద్ధంగా ఉండాలి**

**జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మే 31, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం పై గ్రామ రెవెన్యూ సభలు, దరఖాస్తుల స్వీకరణ, నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, వనమహోత్సవం నిర్వహణకు సిద్ధంగా ఉండాలనీ,ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలకు ఏర్పాట్లు చేయాలని, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.శనివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో డిఎఫ్ఓ విశాల్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్ కృష్ణవేణి,లతో కలిసి జిల్లాలోని తహసిల్దారులతో రెవెన్యూ గ్రామసభల నిర్వహణ, రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు, వన మహోత్సవం లక్ష్యాలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా రైతులకు, ప్రజలకు న్యాయమైన, వేగమైన, సేవలు అందించాలని, ఉద్దేశంతో ప్రభుత్వం జూన్ 3 తేదీ నుండి 20వ తేదీ వరకు రెవిన్యూ గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని, భూ సమస్యలు పరిష్కారానికి రైతులు తమ దరఖాస్తులను ఇవ్వాలని కోరారు.అందుకు రెవెన్యూ యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని , ప్రత్యేక హెల్ప్ డెస్క్,ఉద్యోగులను నియ





మించి దరఖాస్తు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లను సిద్ధంగా ఉంచాలని అన్నారు. దరఖాస్తు ఫారాలను ముందుగానే కేంద్రాలలో సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్లో నిర్వహించే వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ హాజరు కానున్నట్లు తెలిపారు.ప్రోటోకాల్ ప్రకారం పక్కాగా అమలు చేయాలని, వేడుకలకు వచ్చే అతిథులు, ప్రజల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు.ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక ప్రసంగం సిద్ధం చేయాలని సూచించారు. ప్రాంగణంలో శానిటేషన్, సౌండ్ సిస్టం, సాంస్కృతిక కార్యక్రమాలు షామియానాలు, చైర్స్, త్రాగునీరు, స్నాక్స్, డెకరేషన్స్, తదితర అంశాలు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి వేడుకలు విజయవంతం చేయాలని తెలిపారు.జిల్లాలో వన మహోత్సవం నిర్వహణకు అన్ని విభాగాలు సిద్ధంగా ఉండాలని, జిల్లాకు కేటాయించిన లక్ష్యం 50. లక్షల 13 వేల, 500 కాగా అన్ని విభాగాల వారు ఈ లక్ష్యాలను వారికి కేటాయించిన ప్రకారం పక్కాగా పూర్తి చేయాలని తద్వారా జిల్లాను హరితవనంగా మార్చుటకు అందరూ కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశా లలో జడ్పీ సీఈవో పురుషోత్తం, డీఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు,డిపిఓ హరిప్రసాద్, డిఏఓ విజయనిర్మల, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిఈఓ రవీందర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ రవి రాథోడ్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, అన్ని విభాగాల జిల్లా అధికారులు, తహసిల్దారులు, తదితరులు పాల్గొన్నారు.



**శాంతి భద్రతల పరిరక్షణ కోసమే**

# పోలీస్ కవాతు

**పరకాల ఏసీపీ సతీష్ బాబు**



పరకాల, మే 31, మేజర్ న్యూస్ సూర్య: శాంతి భద్రతల పరిరక్షణ కోసమే ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహిస్తున్నామని పరకాల ఏసీపీ సతీష్ బాబు తెలిపారు. సిపి ఆదేశాల మేరకు శనివారం పరకాల డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో పరకాల మండల కేంద్రంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు చేపట్టారు. ఏసీపీ సతీష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్ని జెండా ఊపి కవాతు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఏ. ఎఫ్ డిప్యూటీ కామాండెంట్ సరస్వతి, ఇన్స్ స్పెక్టర్లు క్రాంతి కుమార్, సంతోష్, రంజిత్ తో పాటు ఎస్సైలు,పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

**జూన్ 6నాటికి ఇండ్ల నిర్మాణాలు ప్రారంభం కావాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 31, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతంగా చేపట్టే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్లు, లబ్ధిదారుల ఎంపిక, పొజిషన్ సర్టిఫికెట్లు, రెవెన్యూ సదస్సులు, రాజీవ్ యువ వికాసం, టూబీహెచ్కే ఇళ్ళు, తదితర అంశాలపై సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాసం పథకంపై ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించి గృహ నిర్మాణ శాఖ డిఈ సిద్దార్థ నాయక్, ఆయా మండలాలలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతికి సంబంధించిన వివరాలను ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకంలో మొదటి దశలో రూ. 50 వేలు, రూ.లక్ష లోపు రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపికను జూన్ 9 నాటికి పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను మండల స్థాయిలో పూర్తి చేసిన తర్వాత ఆ జాబితాను సబ్సిడీ రుణాల మంజూరు నిమిత్తం జిల్లా ఇన్చార్జి మంత్రి కి సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించి పైలెట్ గ్రామాలలో ప్రారంభమైన ఇండ్ల నిర్మాణాల పనులను వేగంగా పూర్తయ్యేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. అర్హులైన లబ్ధిదారుల ఎంపికను అధికారులు పూర్తి చేయాలన్నారు. జూన్ రెండవ తేదీన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి నియోజకవర్గానికి సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ప్రొసీడింగ్ పత్రాలు ఎమ్మెల్యేల చేతుల మీదుగా అందజేస్తారని, లబ్ధిదారులు వెంటనే ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జూన్ 6 నాటికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం కావాలన్నారు. జూన్ 9 నాటికి 100 శాతం నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. ఎంపీడీవోలు ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అదనంగా బఫర్ లిస్టు సిద్ధం చేయాలన్నారు. జూన్ 6 తేదీ నాటికి పైలట్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలకు ముగ్గులు పోసి ప్రారంభించకపోతే తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీవోలు పంచాయతీ కార్యదర్శులు ఏఈలు సమన్వయంతో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. జూన్ చివరి నాటికి ఇండ్లు నిర్మాణం పూర్తి





చేసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లాలో పైలట్ మండలంగా ఎంపికైన నడికూడ మండలంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, నడికూడ తహసీల్దార్ రవీందర్ రెడ్డి ని ఆదేశించారు. దరఖాస్తుల విచారణ ప్రక్రియ ను ఆన్లైన్ లో నమోదు చేయాలని తెలిపారు. జూన్ మూడో తేదీ నుండి ప్రారంభం కానున్న రెవెన్యూ సదస్సులలో వచ్చే దరఖాస్తుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నియోజకవర్గాల్లోనూ నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్లు వై వి గణేష్, మేన శ్రీను, పరకాల ఆర్డీవో డాక్టర్ కె.నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, సంబంధిత జిల్లా అధికారులతో పాటు తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

జనగామ అర్బన్, మే 31 , మేజర్ న్యూస్ సూర్య: జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జూన్ 2వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను ౽డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ, వేడుకలు, ప్రముఖులు, మీడియా, అతిథుల కోసం ఏర్పాటు చేసే సీటింగ్ గ్యాలరీ ప్రాంతాన్ని పర్యవేక్షించారు. డయాస్, అలంకరణ, మైక్, స్పీకర్స్, తాగునీరు,






తదితరాలపై పలు సూచనలు చేశారు. ఈ మేరకు పోలీసుల గౌరవ వందనం, బ్యాండ్, బందోబస్తుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వేడుకలు అట్టహాసంగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీఓ గోపీరామ్, ఉద్యానవన శాఖ అధికారి శ్రీధర్ రావు, తహసీల్దార్ హుస్సేన్, కలెక్టరేట్ ఏవో మన్సూర్, సంబంధిత శాఖ అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక సూరుల ఇష్టారాజ్యం

**యదేచ్ఛగా తొర్రూర్ పట్టణ కేంద్రానికి అక్రమ ఇసుక రవాణా**

**మొద్దు నిద్రలో రెవెన్యూ అధికారులు**

**డివిజన్ కేంద్రంలో రెవెన్యూ అధికారులు ఉన్నట్టా లేనట్లా?**

**ఈ దందాల వెనుక అధికారుల హస్తమే కారణమా?**

**అక్రమ ఇసుక దందాలకు అడ్డుకట్టపడేది ఎన్నడు?**

తొర్రూర్ మే 31 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ డివిజన్ కేంద్రానికి పట్టా పగలే ఆకేరు వాగు నుండి, అక్రమంగా ఇసుక రవాణా, జరుగుతున్న, రెవెన్యూ అధికారులు మాత్రం మొద్దు నిద్ర వీడడం లేదని, స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒకవైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పిడికెడు ఇసుక కూడా, తీయవద్దని, కఠినమైన ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ, రెవెన్యూ అధికారులు మాత్రం, నిబంధనలకు, నీళ్లు పోస్తూ, కాసుల కోసం కక్కృతి పడుతున్నారని విశ్వసనీయ సమాచారం. ఇసుక అక్రమ రవాణా చేసే ఇసుక సూరులు మాత్రం అంతా మా ఇష్టం అన్న తీరుగా, నెంబర్ ప్లేట్ లేని టాక్టర్లతో, యదేచ్ఛగా, పట్టణ కేంద్రానికి ఇసుక రవాణా చేస్తూ ఒక ట్రాక్టర్ ట్రిపుకు 6 నుంచి 8 వేల వరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని సమాచారం. ఇది రెవెన్యూ డివిజన్ కేంద్రం అయినా కూడా, ఇసుక రవాణా ఇష్టారాజ్యంగా కొనసాగడం విశేష. అక్రమ ఇసుక రవాణా పై అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ, తెలిసి తెలవనట్టు చూసి చూడనట్టు అధికారుల తీరు కనిపించడం, ఏంటని, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ ఇసుక రవాణా దందాకు, తొర్రూర్ డివిజన్ కేంద్రం అడ్డాగా మారిందా, లేక అధికారులే, ఈ దందాలకు కొమ్ముకాస్తున్నార, అని స్థానిక ప్రజలు బావాటంగా చర్చించుకుంటున్నారు.



రెవిన్యూ పరిధిలో అనేక రకాల అక్రమ దందాలు కొనసాగించిన అధికారులు మాత్రం, కంచే చేను మేస్తే కాపు ఎవరు అన్న చందంగా, పనిచేయడం, హాస్యస్పదంగా మారింది. దీనికి కారణం అధికారుల చేతివాటాల మూలంగా, హకేరువాగు లో ఇసుక తోడేయడం జరుగుతుందని స్థానికులు భావిస్తున్నారు. దీని మూలంగా భూగర్భ జలాలు అడుగంటి పోతాయని, వాగు చుట్టుపక్కల ఉన్న రైతులు ఆందోళన చెందుతున్నారు. కావున జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి తొర్రూర్ రెవిన్యూ డివిజన్ అధికారుల తీరుపై విచారణ చేపట్టి, అక్రమ ఇసుక రవాణా చేసే అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకొని స్థానిక రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ ఏ విధంగా స్పందిస్తాడో వేచి చూడాల్సిందే?







## డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించిన మేయర్, కమిషనర్

**12 మోరీలు నుండి మేదరి బస్తి వరకు డ్రైయిన్ల పరిశీలన**



వరంగల్ టౌన్, మే 31, మేజర్ న్యూస్ సూర్య: బల్దియా పరిధి లోని 28,29 డివిజన్ ల పరిధి లో గల 12 మోరీలు నుండి మేదరి బస్తి వరకు గల డ్రైయిన్ ను శనివారం నగర మేయర్ గుండు సుధారాణి ,కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ వర్షాకాలం నేపధ్యం లో రెండు డివిజన్ ల పరిధి లో గల డ్రైన్ ల ప్రధాన నాలా తో పాటు రైల్వే ట్రాక్ వైపు గల డ్రైన్ మేదరి బస్తి వద్ద గల డ్రైన్ స్థితి గతులను పరిశీలించినట్లు



తెలిపారు. వర్షాకాలం లో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముంపు ప్రాంతాల నివారణకు సంబంధించి అధికారులకు తగు సూచనలు ఇవ్వడం జరిగిందని అన్నారు. రైల్వే ట్రాక్ వెంబడి అసంపూర్తి గా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను పూర్తి చేయాల్సింది గా ఆదేశించారు. కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా. రాజారెడ్డి, ఇంచార్జ్ ఎస్ ఈ, సిపి లు శ్రీనివాస్, రవీందర్ రాడేకర్ ,ఎంహెచ్ఓ డా. రాజేష్, ఏసీపీ శ్రీనివాస్, ఈ ఈ రవికుమార్ ,టి పి ఎస్ శ్రీకాంత్, ఏ ఈ మోజామిల్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలల రేషన్ ఒక నెలలోనే

**రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ**

జనగామ అర్బన్, మే 31, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు పంపిణీ చేసే సన్న బియ్యం రేషన్ కార్డుల లబ్ధిదారులకు మూడు నెలల గ్రాసాన్ని జూన్ మాసం లోనే అందిం చనున్నట్లు జిల్లా పౌరసరఫరాల అధికారిని సరస్వతి తెలిపారు. జిల్లాలోని జూన్, జూలై మాసంల తో పాటు ఆగస్టు మాసం సన్న బియ్యం రేషన్ అందిస్తున్నందున రేషన్ కార్డు లబ్దిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంబంధిత లబ్ధిదారులు జూన్ నెల 1 టవ తేదీ నుండి 30వ తేదీ లోపు సంబంధిత రెషన్ షాపుల ద్వారా పొందాల్సిందిగా జిల్లా సివిల్ సప్లై అధికారిణి తెలిపారు.



## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

### ఆయుష్ జిల్లా ఇన్చార్జి డాక్టర్ మైదం రాజు

గీసుగొండ మే 31 మేజర్ న్యూస్ (సూర్య): యోగాతో మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందని ఆయుష్ జిల్లా ఇన్చార్జి డాక్టర్ మైధం రాజు,గీసుగొండ పిహెచ్ సి డాక్టర్ అరుణ్ కుమార్ అన్నారు.శనివారం గీసుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పిహెచ్ సి కి వచ్చిన రోగులతో యోగా ఆసనాలు వేయించారు.ఈ సందర్భంగా డాక్టర్ మైధం రాజు మాట్లాడుతూ జూన్ 21 న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు యోగా పై అవగాహన కల్పించినట్లు తెలిపారు.ప్రజలు యోగా చేసుకుంటూ ఆరోగ్యంగా జీవించా లని, యోగాతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు.కార్యక్రమంలో డాక్టర్ రేవతి,యోగా నిర్వాహకులు మేఘన,మహేష్,రజిత,రవీందర్ పాల్గొన్నారు.

## అరవింద్ దీక్షకు పలువురి మద్దతు



గీసుగొండ మే 31 మేజర్ న్యూస్ (సూర్య): తండ్రికి చెందిన ఆస్తి వాటా కోసం తనయుడు చేస్తున్న దీక్ష 6వ రోజుకు చేరింది.ఎలుకుర్తి హవేలీ గ్రామానికి చెందిన మిట్టపల్లి అరవింద్ తండ్రి శ్రీనివాస్ 2007లో మరణించాడు.కాగా తన తండ్రికి చెందిన ఆస్తి ఇవ్వడానికి చిన్నన్న ,పెద్ద నాన్న అడ్డుపడుతున్నారని తెలిపారు.ఇదే విషయమై గతంలో పంచాయితీ జరుగగా ఆస్తి ఇస్తామని చెప్పి,ఇప్పుడు మాట మార్చి తనకు భూమి లేదంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తెలిపారు.తన తండ్రికి రావాల్సిన ఆస్తిని తమకు ఇచ్చి న్యాయం చేయాలని ఆయన కోరారు.గ్రామ పంచాయతీ ఎదుట తల్లి స్వరూప,అమ్మమ్మతో కలసి అరవింద్ చేస్తున్న దీక్షకు పలువురు మద్దతు తెలుపుతున్నారు.కాగా ఎస్సీ కాలనీకి చెందిన కొందరు వారికి అల్పాహారం అందించారు.

# డీఆర్ఎఫ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### నగర మేయర్ గుండు సుధారాణి

### నక్కల గుట్ట లోని డి ఆర్ ఎఫ్ కార్యాలయం నర్సరీల పరిశీలన

హనుమకొండ, మే 31, మేజర్ న్యూస్ సూర్య: వర్షాకాలం నేపథ్యం లో డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సిబ్బంది నిరంతరం అప్రమత్తం గా ఉండాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ లోని నక్కలగుట్ట సర్కిల్ కార్యాలయ ఆవరణలో గల డి ఆర్ ఎఫ్ కార్యాలయం తో పాటు నర్సరీ నీ మేయర్ క్షేత్ర స్థాయిలో ఆకస్మికం.గా తనిఖీ చేసి సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు ఈ





సందర్భంగా మేయర్ కార్యాలయం లో ఉన్న బోట్లను పరిశీలించి వాటి పని తీరును స్థితి గతులను అడిగి తెలుసుకోవడం తో పాటు సిబ్బంది తో మాట్లాడి విధి నిర్వహణ తీరు ను అడిగి తెలుసుకున్నారు. నర్సరీని సందర్శించిన మేయర్ ఇందులో పెంచబడుతున్న మొక్కల రకాలను సిబ్బందిని అడిగి తెలుసుకొని రాబోవు వనమహోత్సవాన్ని దృష్టి లో ఉంచుకొని ఎక్కువ మొత్తం లో మొక్కలను పెంచాలని తెలిపారు. మొక్కల పెంపకానికి అందజేతకు సంబంధించిన రికార్డులను సక్రమం గా నిర్వహించాలని మేయర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ ఈ ,సి పి లు శ్రీనివాస్, రవీందర్ రాడేకర్, ఈ ఈ లు రవికుమార్, మాధవి లత, ఏసిపి రజిత ,డి ఈ రాజ్ కుమార్, టి పి ఎస్ రోజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సీఎంఆర్ఎఫ్ వరం లాంటిది

### మాజీ సర్పంచ్ తప్పెట రమేష్

చెన్నారావుపేట, మే 31, మేజర్ న్యూస్ సూర్య :ముఖ్యమంత్రి సహాయ నిధి వరం లాంటిదని ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధిని ఉపయోగించుకోవాలని మాజీ సర్పంచ్ తప్పెట రమేష్ కోరారు. శనివారం మండల పరిధి లోని లింగాపురం గ్రామంలో సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు లింగాపురం గ్రామానికి చెందిన గుగులోతు శ్రీలేఖ 60000, పల్నాటి లింగమూర్తి 57000, కొట్టే మల్లేష్ 22000, ఇందూరి శంకర్ 19000 రూ. చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్య విషయంలో సీఎం సహాయ నిధి వరం లాంటిదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన తర్వాత. నిరుపేదలకు ఆరోగ్యపరంగా అండగా నిలిచిందని తెలిపారు. స్థానికంగా ప్రతి నెల సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు చేస్తున్నమన్నారు. పార్టీలకతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం చెక్కులను అందిస్తుందని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు ఎల్ఓసి ద్వారా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ప్రభుత్వము అందిస్తుందన్నారు. విద్య , వైద్యం పార్టీలకతీతంగా సమపాలుగా అందరికీ అందుబాటులో ఉండేలా ప్రభుత్వం



చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చిక కుమారస్వామి, మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు, మాజీ ఉప సర్పంచ్ మాందాటి కుమారస్వామి, నాయకులు ఇందూరి రాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్నాటి రమేష్, దేనబోయిన ఎల్లయ్య, నమ్మిండ్ల అగ్ని, యువ నాయకులు తప్పెట అఖిల్, మైదం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భూలక్ష్మీ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలి

### చిన్నకోడెపాక గ్రామంలోని భూలక్ష్మీ, బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో ఎమ్మెల్యే జీఎస్సార్

కొత్తపల్లిగోరి (రేగొండ),మే 31, మేజర్ న్యూస్ (సూర్య) : భూపాలపల్లి





నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండలం చిన్నకోడెపాక గ్రామంలో శ్రీ భూలక్ష్మీ బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఎమ్మెల్యేకు బొడ్రాయి కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు, కాంగ్రెస్ నేతలు శాలువాలు కప్పి డప్పు చప్పుళ్ళతో స్వాగతం పలికారు. అనంతరం యాగశాల, బొడ్రాయి వద్ద టెంకాయ కొట్టి పూజలు చేశారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భూలక్ష్మీ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. చిన్నకోడెపాక గ్రామ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట బొడ్రాయి కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేయర్ల శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్



భూపాలపల్లి సూర్య ప్రతినిధి,మే 31 మేజర్ న్యూస్: సింగరేణి జీవిటిసిలో లైసెన్స్ సర్వేయర్లకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని శనివారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ పరిశీలించారు.ఈ సందర్బంగా శిక్షణలో పాల్గొంటున్న అభ్యర్థులకు ట్రైనింగ్ కిట్లను అందచేసి శిక్షణా కార్యక్రమంలో నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థుల భవిష్యత్తు అభివృద్ధికి, వారి సామర్థ్యాన్ని మెరుగుపరచడానికీ లైసెన్స్ డ్ సర్వేయర్ శిక్షణ ఎంతో ఉపయోగపడతుందని తెలిపారు. మన జిల్లాలో లైసెన్స్ డ్ సర్వేయర్ శిక్షణ కోసం మొత్తం 162 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని, మొదటి విడతలో 87 మంది అభ్యర్థుల జాబితాను కమిషనర్ కార్యాలయం నుండి ఎంపిక చేశారని తెలిపారు. ఎంపిక చేసిన అభ్యర్థులకు ఈ నెల 26వ తేదీ నుంచి శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అదే రోజున అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్, శిక్షణా తరగతులు నిర్వహించబ డుతున్నట్లు తెలిపారు. కమిషనర్ కార్యాలయం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం థియరీ తరగతులు సజావుగా సాగుతున్నాయని పేర్కొన్నారు. సోమవారం నుండి క్షేత్ర స్థాయిలో సర్వే శిక్షణ ప్రారంభం కానుందని తెలిపారు. మొత్తం శిక్షణా కాలం 50 పని దినాలు ఉంటుందని స్పష్టం చేశారు. జులై 28, 29 తేదీల్లో ఫీల్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించబడతాయన్నారు రెండవ దశ శిక్షణ తరగతులు ఆగస్టు మాసం నుండి ప్రారంభం అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్స్ రికారడ్స్ ఏడీ కుసుమ కుమారి తదితరులు పాల్గొన్నారు.




# పలువురి వివాహ వేడుకల్లో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి



తొర్రూర్ మే 31 మేజర్ న్యూస్ (సూర్య) : పలువురు వివాహ వేడుకల్లో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. మొదటగా వెంకటాపురం గ్రామానికి సంబంధించిన వారి ఆహ్వాన మేరకు తొర్రూర్ మండలం, ఫత్తేపురం కళ్యాణ మండపంలో వివాహ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం కొడకండ్ల మండల యూత్ అధ్యక్షులు ఆహ్వాన మేరకు సూర్యాపేట జిల్లా,తుంగతుర్తి మండలం, రావుల పల్లి గ్రామంలో నిర్వహించబడిన వివాహ మహోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి వివాహ బంధంతో ఒక్కటైన నూతన వధూవరులను వారు స్వయంగా ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖశాంతులతో కొనసాగాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో పాల్గొనడం ద్వారా ప్రజల మధ్య అనుబంధం పెరిగేలా చూసే తన విధిగా భావిస్తున్నట్టు వారు తెలిపారు. ఒక్కొక్క కుటుంబాన్ని ప్రత్యక్షంగా కలసి, వారి సంతోషాలను పంచుకోవడం తనకెంతో ఆనందాన్ని కలిగిస్తుందని ఆమె అన్నారు. వివాహం అనేది జీవితంలో ఎంతో పవిత్రమైన క్షణమని, దాన్ని సమర్థవంతంగా జరుపుకోవడం ప్రతి కుటుంబానికీ గౌరవమైన విషయమని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# నీరుపేద అందుడికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ

ఏటూరు నాగారం మే 31. మేజర్ న్యూస్ సూర్య: ఏటూరు నాగారం మండల కేంద్రానికి చెందిన నిరుపేద అందుడికి శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం ఆలయ కమిటీ చైర్మన్ పెండాల ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు సహాయ సహకారాలతో హైదరాబాద్ కేంద్రంగా ఉచిత కంటి ఆపరేషన్ చేయించడం జరిగింది. నిరుపేద కుటుంబానికి చెందిన అంధుడు కంటి అద్దాలు కొనుగోలు చేసే ఆర్థిక స్తోమత లేకపోవడంతో మానవత దృక్పథంతో పెండ్యాల ప్రభాకర్ అంధుడికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. గత ఏడాదికాలంగా శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ. మహిళలకు ఉచితంగా వృత్తి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళా కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతూ. అందరి మన్ననలను పొందుతూన్నారు. అందులకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించడం జరుగుతుంది.ఈనెల 5వ తేదీన షిరిడి సాయిబాబా దేవాలయం ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం నిర్వహించనున్నారు. యొక్క శిబిరమును నిరుపేద అందులో సద్వినియోగం చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో కోశాధికారి చిందుకూరి వెంకట్రావు, ఆలయ



కమిటీ సభ్యులు కడివెండి నర్సింహచారి చారి , మాలోత్ రాహుల్, దిలీప్ జాతీయ తెలంగాణ మాలమనాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు సీనియర్ పాత్రికేయులు గంపల శివకుమార్ గతదితరులు పాల్గొన్నారు.

# చిటుక వ్యాధి నివారణకు టీకాలు సద్వినియోగం చేసుకోవాలి

## వెటర్నరీ అసిస్టెంట్ రాజు



తాడ్వాయి మే 31మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని పశు రైతులు చిటుక వ్యాధి నివారణ టీకాలు సద్వినియోగం చేసుకోవాలని వెటర్నరీ అసిస్టెంట్ రాజు అన్నారు. పశువైద్య అధికారి రాజశేఖర్ ఆదేశానుసారం ప్రస్తుతం ప్రారంభమయ్యే వర్షాలతో గొర్లకు చిటిక వ్యాధి వచ్చే అవకాశాలు ఉన్నందున రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండలంలో ఇప్పటి వరకూ ఎనిమిది వందల గొర్రెలకు టీకాలు వేశామని ఆయన అన్నారు. అలాగే ప్రస్తుతం త్వరలో జబ్బ వాపు, గుండె వాపు టీకాలను కూడా త్వరలో వేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ప్రసన్న, గోపాలమిత్ర రాంబాబు ,అటెండర్ శ్రీనాథ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠ్య పుస్తకాలను పంపిణీ చేసిన ఎంఈఓ



గీసుగొండ మే31 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలను గీసుగొండ ఎంఈఓ సాంబయ్య శనివారం మండల విద్యావాడ కేంద్రంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 6 నుంచి నిర్వహించే ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట లో విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెంచి విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తుందని,నైపుణ్యం గల ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు.తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపించి ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత వసతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గీసుకుంట కాంప్లెక్స్ హెచ్ఎం విఠోబా, సీఆర్పీలు సుధాకర్,రమణి, రాజేష్,రవి,ఆనంద్,ఎం ఎస్ సారిక,రాజగోపాల్,శంకర్ పాల్గొన్నారు.

# అడ్డూరి కిషన్ రావు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



గణపురం రూరల్, మే 31 మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ సీనియర్ నాయకులు అడ్డూరి కిషన్ రావు కుటుంబ సభ్యులను ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంత్రి శ్రీధర్ బాబు వెంట భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

## పాలకుర్తిలో తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిష్ఠాపన లొల్లి

**చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఏసిపి హామీ**

**గందరగోళంగా పాలకుర్తిలో ఘర్షణ వాతావరణం**

**పోలీసులే దగ్గర ఉండి దాడులు చేశారని బిఆర్ఎస్ ఆరోపణ**

**పోలీసులే దర్జాగా పిల్లర్స్ ఏర్పాటు చేయించడం దారుణం**

**కాంగ్రెస్ కార్యకర్తలుగా పోలీసులు పనిచేస్తున్నారు**

**మండలం బిఆర్ఎస్ అధ్యక్షుడుపసునూరి నవీన్**

పాలకుర్తి మే 31 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు వీధి రౌడీలుగా వ్యవహరిస్తూ గిచ్చిపంచాయతీ పెట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారని, పాలకుర్తిలో తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కోసం జరుగుతున్న పనులను నిలిపివేసేందుకు కుట్రలు చేయడమే కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై దాడి చేసి గాయపరచడం దారుణమని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఝాన్సీ రెడ్డి తెలిపారు. శనివారం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రం లో తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిష్ఠాపన లొల్లి చిలికి చిలికి గాలి వానగా మారింది. ఇరువర్గాలు అధికార పార్టీ ప్రధాన ప్రతిపక్షం నాయకులు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు విషయంలో రాజకీయ దుమారం రేపుతున్న వైనం చర్చనీయాంశం అయింది. అధికార పార్టీ నాయకులు హుటాహుటిన తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిష్ఠాపన కోసం పాలకుర్తి చౌరస్తా లో గల దర్దేపల్లి రోడ్డు వైపు లో ఏర్పాటు చేసిన దిమ్మె పై నిర్మాణం పనులు చేపట్టారు. అయితే అక్కడ తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిష్ఠాపన చేయవద్దని అక్కడ అమరవీరుల స్థూపం కోసం తీర్మానం చేసి ఉంటే ఎలా తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిష్ఠాపన చేస్తారని బిఆర్ ఎస్ నాయకులు మండలం అధ్యక్షుడు పసునూరి నవీన్,మాజీ జడ్పీటీసీ పూస్కూరి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో నిర్మించిన దిమ్మ కూల్చివేసి ఆందోళన చేశారు. హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు అధికార పార్టీ నాయకులు కార్యకర్తలుగా పనిచేస్తున్నారు అని ఆరోపించారు. ఆందోళన ఉధృతం కావడంతో పోలీసులు వారిని అదుపులో తీసుకునిసద్దుమణిగించారు. ఈ విష యం తెలుసుకున్న వెంటనే కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ ఝాన్సీ రెడ్డి సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్యకర్తను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట్ ఎసిపిని కలిసి దౌర్జన్యం చేసిన బిఆర్ఎస్ నాయకులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఇరువర్గాల వివాదంతో పాలకుర్తిలో ఘర్షణ వాతావరణం నెలకొంది. రోజురోజుకు పాలకుర్తిలో విగ్రహాల వివాదాలు పెరిగిపోతుండటంపై స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

### భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీగా ఏ. నరేష్ కుమార్



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మే 31 మేజర్ న్యూస్: భూపాలపల్లి అదనపు ఎస్పీ గా ఏ. నరేష్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. పోలీసు శాఖలో 1991 సంవత్సరంలో ఎస్సైగా ఎంపికైన అదనపు ఎస్పీ నరేష్ కుమార్, మొదట ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సుల్తానాబాద్,రాయకల్ , కోరుట్ల, వేములవాడ, కరీంనగర్ రూరల్ లో ఎస్సైగా విధులు నిర్వహించి, 2006 లో సీఐగా పదోన్నతి పొంది, సీఐడి వరంగల్, టేకులపల్లి, ఖమ్మం, కొత్తగూడెం, జగిత్యాల, ఖానాపూర్ సీఐ గా విధులు నిర్వర్తిస్తూ, 2017 లో డిఎస్పీ గా పదోన్నతి పొంది, మహబూబాబాద్, మామునూర్ ఏసిపి గా విధులు నిర్వర్తిస్తూ, 2023 లో అదనపు ఎస్పీగా ప్రమోషన్ పొంది, ఖమ్మం పోలీసు కమిషనరేట్ లో అదనపు డీసీపీ అడ్మిన్ గా విధులు నిర్వర్తిస్తూ, భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ గా బదిలీపై వచ్చారు అదనపు ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన ఏ. నరేష్ కుమార్ జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ , ప్రజల రక్షణ కోసం సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను

# వైభవంగా నిర్వహించాలి



### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, మే 31, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమన్వయ సమావేశం లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి లు పాల్గొనిరాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వైభవంగా, అట్టహాసంగా నిర్వహించేందుకు అన్నిశాఖల సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖుషి మహల్ లో ఏర్పాటు చేయనున్న జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అధికారికంగా నిర్వహించుటకు ఏర్పాట్లు జరుగుతున్నాయని, కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి రానున్న సందర్భంగా పకడ్బందీ ఏర్పాటు చేయవలసిందిగా సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. వేదిక ఏర్పాట్లు, సాంస్క ృతిక కార్యక్రమాలు,వివిధ శాఖల సంక్షేమ అభివృద్ధి స్టాల్స్ , మరియు శకటాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, అట్టి ఏర్పాట్లు రేపటి వరకు పూర్తి చేయవలసిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ విజయలక్ష్మి , వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి,



నర్సంపేట ఆర్డిఓ ఉమారాణి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి హౌసింగ్ పీడీ గణపతి డిఆర్డిఓ కౌసల్య దేవి , వరంగల్, ఖిలా వరంగల్ తాసిల్దార్లు సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ



ములుగు, సూర్యప్రతినిధి మే 31 (మేజర్ న్యూస్): వరుస దెబ్బలతో సతమత మవుతున్న మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ తగిలింది. పలు హోదాలలో పనిచేస్తున్న 8 మంది మావోయిస్టులు శనివారం జిల్లా ఎస్పీ శబరిష్ ఎదుట లొంగిపోయారు. ఆదివాసి ప్రజల అభివృద్ధి, సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న పోరు కన్నా ఊరు మిన్న.. మన ఊరికి తిరిగి రండి కార్యక్రమం ద్వారా లొంగిపోయిన మావోయిస్టులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ కల్పిస్తున్న సదుపాయాల వల్లే మావోయిస్టులు తమ పందాను విడనాడి జీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకు వచ్చినట్టు జిల్లా ఎస్పీ శబరీష్ తెలిపారు. నేటి మావోల ఉద్యమానికి ప్రజా మద్దతు దొరకడం లేదని ఆయన అన్నారు. ఈ మేరకు శనివారం ఎస్పీ శబరిష్ విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో లొంగిపోయిన ఎనిమిది మంది మావోయిస్టులకు తక్షణ ఆర్థిక సహాయం కింద 25 వేల రూపాయలను అందజేశారు. లొంగిపోయిన వారిలో డివిజనల్ కమిటీ సభ్యులు డోర్పెట్టి మెరుగు, అలియాస్ శివలాల్, ఏరియా కమిటీ సభ్యురాలు రామే, ప్లాటినం సెక్షన్ కమాండర్ మీడియం బీమా, ఏరియా కమిటీ సభ్యులు అనిత, పార్టీ దళ సభ్యులు మడకం కమలేష్, సోయం భీమే, మడవి మడక, మడవి ఇడుమా వీరంతా ఛత్తీస్గడ్ రాష్ట్రానికి చెందిన వారని, వీరిపై అనేక కేసులు ఉన్నట్టు ఎస్పీ తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులకు తక్షణ రివార్డు అందజేయడం జరుగుతుందని, జనజీవన స్రవంతిలో కలిసి కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన జీవితం గడపాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు. జిల్లాలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తుందని, ఇక్కడి ప్రజలు చాలా చైతన్యవంతులని, కాలం చెల్లిన సిద్ధాంతాలతో నేడు మావోయిస్టుల ఉనికి ప్రశ్నార్థకమైందని ఎస్పీ తెలిపారు. నేటి మావోయిస్టు ఉద్యమానికి ప్రజా మద్దతు కరువైందని స్పష్టం చేశారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి లొంగిపోయే వారికి పోలీస్ శాఖ ఎప్పుడు సహకారం అందిస్తుందని పునరావాస సౌకర్యాలు కల్పిస్తుందని ఈ సందర్భంగా ఎస్పి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ, డిఎస్పి రవీందర్, సీఐలు అనుముల శ్రీనివాస్, శంకర్, పలువురు ఎస్ఐలు పాల్గొన్నారు.

# నిజాయితీకి మరో పేరు అబ్దుల్ రెహమాన్

### పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపడమే లక్ష్యంగా జీవితం

### ఉన్నత ఉద్యోగం చేస్తూనే వ్యవసాయంపై మక్కువ

### ప్రకృతి పై ప్రేమతో అటవీశాఖలో కొలువు



ఏటూరునాగారం, మే 31 (మేజర్ న్యూస్ సూర్య) : వ్యవసాయ కుటుంబ నేపథ్యంలో ఖమ్మంలో జన్మించిన అబ్దుల్ రెహమాన్ చదువుతోనే కుల వివక్షను దూరం చేయవచ్చనే సంకల్పంతో, ప్రకృతి పై ప్రేమతో అటవీ శాఖలో ఉద్యోగంలో చేరారు. చదువుకుంటే సమాజంలో మార్పు తేవచ్చని ఎంఎస్సీ బీఈడీ చదివి అటవీ శాఖలో 2005లో సెక్షన్ అధికారిగా ఉద్యోగం పొందారు. 17 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యోగ బాధ్యతలను ఉన్నతమైన విలువలతో నిర్వర్తించారు. 2022లో అటవీ శాఖ రేంజ్ అధికారిగా, 2024 లో ఏటూరునాగారం సౌత్ రేంజ్ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. అడవిని తల్లిగా భావించే అబ్దుల్ రెహమాన్ చెట్లను ప్రేమిస్తూనే అడవుల రక్షణకు పాటుపడుతున్నారు. యువతపై ప్రత్యేక దృష్టి సారించి ప్లాస్టిక్ నిషేధం చేస్తూ గిరిజనులు, గిరిజన ఇతరులను చైతన్యపరుస్తున్నారు. విద్య మాత్రమే



నిరుపేదల జీవితాలలో వెలుగులు నింపుతుందని అవగాహన కల్పిస్తూ అదే ఆశయం కోసం పనిచేస్తున్నారు. ఉద్యోగ విధి నిర్వహణలో ప్రజల మన్ననలు పొందుతున్నారు. పర్యావరణ పరిరక్షకునిగా గత నెలలో ఏటూరునాగా రంలోని సాయిబాబా దేవాలయంలో జ్యూట్ బ్యాగులు నేర్చుకున్న మహిళలకు చేయూత ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. మండల కేంద్రంలో నారీ శక్తిని బలోపేతం చేసేందుకు జ్యూట్



బ్యాగ్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారని హామీ ఇచ్చారు. ఏది ఏమైనా అటు సమాజ హితవు, అడవుల రక్షణ పై ప్రజలను చైతన్య పరచడంలో అబ్దుల్ రెహమాన్ ముందు వరుసలో నిలుస్తున్నారు.



## ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ 82వ జయంతి వేడుకలు



చెన్నారావు పేట, మే 31 , మేజర్ న్యూస్ సూర్య : తెలుగు సినీ చరిత్రలో సంచనాలు సృష్టించిన సూపర్ స్టార్, నటుడిగా, దర్శకుడిగా, నిర్మతగానే కాకుండా తెలుగు సినిమాకు సరికొత్త టెక్నాలజీ ని పరిచయం చేసిన ఘనుడు సూపర్ స్టార్ కృష్ణ మే 31న నటశేఖర కృష్ణ జయంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలో ఆయన వీర అభిమాని గొడిశాల స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరాభిమాని గోడిశాల స్వామి మాట్లాడుతూ 1942 సంవత్సరం మే 31 న ఘట్టమనేని కృష్ణ జన్మించారని, ఆయన పూర్తి పేరు ఘట్టమనేని శివరామకృష్ణమూర్తి. 1964 కు ముందు పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసిన కృష్ణకు 1965లో హీరోగా వెండితెరపై మెరిశారని అన్నారు. ఆయన తొలి సినిమా తేనె మనసులు తెలుగు ప్రేక్షకులకు హీరోగా పరిచయం 60 ఏళ్ల పూర్తి చేసుకున్న ఆయన తన కెరీర్ లో మైలురాళ్లు అధిగమించారన్నారు. నటుడుగా, దర్శకుడిగా, నిర్మతగానే కాకుండా తెలుగు సినిమాకు సరికొత్త టెక్నాలజీని పరిచయం చేసిన ఘనుడు పేరు ప్రఖ్యాతలు సంపాదించారని అన్నారు. ఈ కార్యక్రమంలో గోడిశాల స్వామి, సూత్రపు సుధాకర్, చేరాలు, రమేష్, కృష్ణారెడ్డి, ఏకాంబరం, రాజిరెడ్డి, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు పూర్తి

# నాణ్యమైన విద్యకు శ్రీకారం



డోర్నకల్ మే31: మేజర్ న్యూస్ (సూర్య): ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాలు ఈనెల 13 నుండి 30 తారీకు వరకు మూడు స్పెలల్స్ గా ఐదురోజుల పాటు జిల్లాకేంద్రం లో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ శిక్షణ శుక్ర వారంనాడు ముగిసింది.ఈ సందర్భంగా తెలుగు,డిఆర్పీలుగా నియమించబడిన డాక్టర్.తండా హరీష్,సురేష్,హరీష్ ,ప్రవీణ్ లు శనివారం మీడియాతో మాట్లాడుతూ గతంలో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించే లక్ష్యంతో గతంలో ఉన్నతి ఉండగా ఇప్పుడు లిప్ అనే కార్యక్రమం ద్వారా ప్రతి విద్యార్థికి చదవడం,రాయడం రావాలి అనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.పాఠశాలలో విద్యార్థులను ఆకర్షించే విధంగ ఉపాధ్యాయులు బోధన నిర్వహించవలసిన అవసరం ఉందన్నారు. అందు కోసం ముందుగానే పీరియడ్,మాస వార్షిక ప్రణాళికలు తయారు చేసుకొని విద్యాబోధనకు ఉపాధ్యాయులు సిద్ధపడవలసిన అవసరం ఉందని తెలి పారు అదేవిధంగా ప్రతి ఉపాధ్యాయుడు దినచర్యల పుస్తకాన్ని ఉపయోగిం చవలసిన అవసరం ఉందన్నారు.ప్రతిరోజు మనం కేవలం పుస్తకాల ద్వారానే కాకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి విద్యార్థులకు ఆకర్షణీయమైన బోధనా తరగతులు అందించవలసిన అవసరాన్ని తెలిపారు అంతేకాకుండా నేడు సెల్ ఫోన్లు ఉపయోగిస్తూ విద్యార్థులు చెడు మార్గంలో వెళుతున్నారని వారిని సక్రమమైనమార్గంలో పెట్టవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందన్నారు. బడుగు బలహీన వర్గాల పిల్లలు మన పాఠశాలలో ఉన్నారని వారికోసం మనం నిరంతరం తోడ్పడవలసిన అవసరం ఉందనివారు పేర్కొన్నారు. ప్రభుత్వం ఎన్నో రకాల సౌకర్యాలు కల్పిస్తుందని వాటిని వినియోగించుకొని ప్రతి పాఠశాలను బలోపేతంచేసే లక్ష్యంతో పనిచేయాలని పాఠశాల ఉన్నతికి విద్యార్థుల ప్రగతికి తోడ్పడాలన్నారు.ఈ నెల 6నుండి జరుగు బడిబాట కార్యక్రమాల్లో ప్రభుత్వ పాఠశాల ప్రత్యేకతలను గురించి విస్తృతం గా ప్రచారం చేయాలని వారు వివరించారు.ఈ సమావేశంలో ఉపాధ్యా యులు కొలిపాక శ్రీనివాస్, అబ్దుల్ అజీజ్ వెంకన్,నవీన్,రాములు,రామ్ నాయక్, కమల, బిచ్చు, వసంత రజిని,దస్తగిరి,రామచంద్రు సరస్వతి, రజిని, స్నేహలత అరుణ తదితరులు పాల్గొన్నారు.

# గోగుపల్లి లో బీరప్ప విగ్రహం ఏర్పాటు

### గంగా బోనం తో జంపన్న వాగుకు బయలుదేరిన పూజారులు

### ఎస్ఐ తాజుద్దీన్ కు పూజారుల ఘన స్వాగతం



ఏటూరు నాగారం.మే 31 మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం మండలంలోని గోగుపల్లి గ్రామంలో శుక్రవారం బీరప్పవిగ్రహాన్ని కురుమ సంప్రదాయంగా ఘనంగా ప్రతిష్టించారు. నెల రోజుల క్రితమే గ్రామంలో నూతన ఆలయాన్ని నిర్మించారు. రెండు రోజుల నుండి విగ్రహ ఏర్పాటుకు 32 మంది కురుమ పూజారులు ప్రత్యేక పూజలు చేస్తూ విగ్రహ ప్రతిష్టాపనకు సన్నాహాలు చేస్తున్నారు. విగ్రహ ప్రతిష్టాపన కోసం కురుమ కులస్తులందరూ వారం రోజుల నుండి ఉపవాసాలు చేస్తూ విగ్రహానికి శాంతి పూజలు చేశారు. అనంతరం జంపన్న వాగులో జలవాసంలో ఉన్న బీరప్ప విగ్రహాన్ని తీసుకురావడానికి పూజారులు డప్పు వాయిద్యాలతో కత్తులతో నృత్యాలు చేస్తూ గంగ బోనంతో జంపన్న వాగుకు బయలుదేరారు. బందోబస్తు దృష్ట్యా ఎస్ఐ తాజుద్దీన్ అక్కడికి చేరుకోగా గ్రామస్తులు పూజారులు ఎస్త్స తాజుద్దీన్ కి ఘనంగా స్వాగతం పలికారు. శాలువా కప్పి సత్కరించారు. శాంతియుతంగా పండుగలు చేసుకోవాలని ఎస్ఐ తాజుద్దీన్ వారికి సూచించారు. అనంతరం విగ్రహాన్ని తీసుకొచ్చి ప్రతిష్టించారు. మరో ఐదు రోజులపాటు కుర్మా సంప్రదాయం అనుసరించి బీరప్ప పెద్ద పండుగను జరుపుకోనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడి పెద్ద గుడుగుంట్ల మల్లయ్య ,సారి కురుమ దొడ్డ సత్యం, పూజారి ఎలుక పెళ్లి శ్రీను, ఆలయ కమిటీ మెంబర్లు బెల్లం రాజు ఏనుగుల రమేష్ కామల్ల కుమార్ దొడ్డి సమ్మయ్య ఏనుగుల మహేష్ గుడుగుంట్ల భీమయ్య ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.





## మాజీ సర్పంచ్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

పర్వతగిరి (మే 31) సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలోని స్థానిక మాజీ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు 27వ పెళ్లిరోజు సందర్భంగా వారి స్వగృహంలో మాజీ ఎంపిటిసి మాడుగుల రాజు, మాజీ వార్డు మెంబర్లు నాగుల కుమారస్వామి, చీదురు తిరుపతి, రంగు కుమార్, ఫర్టిలైజర్ కుమార్ పూల బొకేలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

## చిన్నారులను ఆశీర్వదించిన పిఎసిఎస్ చైర్మన్ మనోజ్ గౌడ్

పర్వతగిరి( మే 31 )సూర్యా న్యూస్: పర్వతగిరి మండలం సోమారం గ్రామానికి చెందిన మెట్టుపెల్లి మంజుల –కుమార్ పుత్రిక రిషికేశ్వరి దేవి నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమం కి పిఎసిఎస్ చైర్మెన్ యం. మనోజ్ గౌడ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యువకులు తదితరులు పాల్గొన్నారు

# పొగాకు ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని చెడుగా ప్రభావితం చేస్తుంది

### వరంగల్ ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబ

వరంగల్ లీగల్: మే 31: మేజర్ న్యూస్ (సూర్య) : పొగాకు వాడకం వల్ల ఆరోగ్యం ,పర్యావరణం చెడుగా ప్రభావితమవుతుందని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవ సంస్థ చైర్మన్ వి.బి.నిర్మల గీతాంబ అన్నారు. ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం సందర్భంగా వరంగల్ ,హనుమకొండ జిల్లాల న్యాయ సేవ సంస్థలు సంయుక్తంగా వరంగల్ జిల్లా న్యాయ సేవా సంస్థ సదనంలో కోర్టు సిబ్బందికి పొగాకు నిరోధక అవగాహన సదస్సును శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి నిర్మల గీతాంబ మాట్లాడుతూ పొగాకు ఆరోగ్యాన్ని ప్రభావితం చేయడమే కాకుండా పర్యావరణాన్ని కూడా అనేక విధాలుగా చెడుగా ప్రభావితం చేస్తుందన్నారు. పొగాకు వాడకందారులకు అవగాహన కల్పించడం, పొగాకును మానేయడానికి తగిన కారణాలను తెలుపుతూ కృషి చేయాలన్నారు.పొగాకు కోరికను అధిగమించడానికి ,తన దృష్టి మరల్చుకుని పొగ రహిత ప్రాంతానికి వెళ్లడం,ఒత్తిడిని తగ్గించడానికి యోగా,వ్యాయామం, సంగీతం వంటి ప్రత్యామ్నాయ సడలింపు పద్ధతులను ప్రయత్నించాలని సూచించారు. అనంతరం హనుమకొండ జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ పొగాకు వినియోగం వలన కలిగే చెడు ప్రభావాలను వివరిస్తూ, పొగాకు వాడకం గుండె, ఊపిరితిత్తులను ప్రభావితం చేసే వ్యాధులకు దారితీస్తుందని, ధూమపానం వల్ల గుండెపోటు ప్రమాదం పొంచి ఉంటుందని, కాబట్టి పొగాకు వాడకాన్ని నిరోధించాలని, ముఖ్యంగా యువత పొగాకునకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా సదస్సులో పాల్గొన్న వారితో పొగాకు రహిత ప్రతిజ్ఞ ను చేయించారు.ఈ కార్యక్రమంలో కో-ఆపరేటివ్ ట్రిబ్యునల్ న్యాయమూర్తి నారాయణ బాబు, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు ఎం.సాయికుమార్, క్షమాదేశ్ పాండే, ఇతర న్యాయమూర్తులు, వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస సుధీర్, హనుమకొండ జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా.ఏ.అప్పయ్య, మెడికల్ ఆఫీసర్ డా.మోహన్ సింగ్, డా. శ్రీనివాస్, పల్మనాలజిస్ట్ డా.పూర్ణచంద్ తదితరులు పాల్గొన్నారు.






# పండుగ వాతావరణం లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జరుపుకుందాం

### జూన్ 2వ తేదీన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలు, కొత్త రేషన్ కార్డులు, నిరుద్యోగ యువతీ యువకులకు రాజీవ్ వికాసం ప్రొసీడింగ్ కాపీల పంపిణీ రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల, మే 31, మేజర్ న్యూస్ సూర్య: పండుగ వాతావరణం లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జరుపుకుందామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణం లో జరుపుకుందామని,దానికి సంబంధించిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.

మార్కెట్ యార్డు ఆవరణలో సంక్షేమ పథకాల వివరాలు,, ఫోటో గ్యాలరీ రూపం లో ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే పరకాల నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు జూన్ 2వ తేదీన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలు, కొత్త రేషన్ కార్డులు, నిరుద్యోగ యువతీ యువకులకు రాజీవ్ వికాసం కి సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను అందజేయనున్నట్లు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ, సన్న వడ్లకు రూ 500 బోనస్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రూ 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ,ఎల్ ఓ సి వివరాలు, తదితర సంక్షేమ పథకాల వివరాలను ఫోటో గ్యాలరీ రూపంలో ఏర్పాటు చేయాలని



అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, కట్కూరి దేవేందర్ రెడ్డి, సోదా రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు





# మతోన్మాదులతోనే దేశానికి ప్రమాదకరం

### దేశ సంపద కార్పొరేట్ శక్తులైన అంబానీ, ఆదానీల వద్దే కేంద్రీకృతం సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

వరంగల్ టౌన్, మే 31, మేజర్ న్యూస్ సూర్య: మోడీ ప్రభుత్వం వచ్చిన తరువాత పేదరికం, నిరుద్యోగం రెట్టింపు అయ్యాయని, ఇండ్లు లేని నిరుపేదలు పెరిగి పోయారని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. శనివారం వరంగల్ నగరంలోని తమ్మెర భవన్



శివనగర్ లో సిపిఐ వరంగల్ జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి గన్నారపు రమేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ ప్రధాని మోడీ దృష్టి అంతా కార్పొరేట్ శక్తుల పైనే ఉండడంతో పేదల సంక్షేమాన్ని పట్టించుకోవడంలేదని అన్నారు. దేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషించిన బిజెపి యుద్ధోన్మాదానికి కూడా తెరలేపిందని, మతోన్మాదులు, యుద్ధోన్మాదులతో దేశానికి ప్రమాదకరం అని పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం పేరు మీద ధనస్వామ్యం, భూస్వామ్యం, ఫాసిజం రాజ్యమేలుతున్నాయని ధ్వజమెత్తారు. గుత్తా కోటీశ్వరులకు రైట్ ఆఫ్ లోన్స్ పేరుతో 16 లక్షల 35 వేల కోట్లు రద్దు చేయడాన్ని ఆక్షేపించారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతు పెట్టినటువంటి పెట్టుబడికి రెట్టింపు ఖర్చు ఇచ్చినప్పుడే మద్దతు ధర లభిస్తుందని, దానికి కేవలం 119 లక్షల కోట్లు మాత్రమే ఖర్చవుతుందని, దీనిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతు ఆత్మహత్యల పాలై ఆహార కొరత ముప్పు కలుగుతుందని తెలిపారు. వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్లు ఆర్థిక సాంఘిక రాజకీయ ఉద్యోగ కాంట్రాక్టు రంగాలలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ పేరుతో చత్తీస్ ఘడ్ లో విప్లవ కారులను ఎన్ కౌంటర్ ల పేరుతో హననం చేయడాన్ని ఆపి శాంతి చర్చలు చేయాలని హితువు పలికారు. దేశంలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు భారత కమ్యూనిస్టు




పార్టీ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వీరోచిత విప్లవాల చరిత్ర కలిగిన శ్రమ జీవుల పార్టీ సిపిఐ అన్నారు. దశాబ్దాలుగా ప్రజాసమస్యలపై అలుపెరుగని పోరాటాలను సిపిఐ నిర్వహించిందని చెప్పారు.

**జూలై 30,31 వరంగల్ జిల్లా మహాసభను విజయవంతం చేయండి...**

జూలై 30, 31 తేదీల్లో వరంగల్ లో నిర్వహించనున్న సిపిఐ వరంగల్ జిల్లా సదస్సును మహాసభను విజయవంతం చేయాలని సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి విజ్ఞప్తి చేశారు.జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా మహాసభల నిర్వహణకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్ కె బాష్ మియా, పనాస ప్రసాద్, జిల్లా నాయకులు దండు లక్ష్మణ్, బుస్సా రవీందర్, తోట చంద్రకళ, గుండె భద్రి, గుంపెల్లి మునీశ్వర్, వీరగోని శంకరయ్య, సంగి ఎలెంధర్, కందిక చెన్నకేశవులు, జన్ను రవి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

### ఉద్యమాలతో కార్మికుల హక్కులు సాధించుకుందాం

### మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్




హనుమకొండ , మే 31, మేజర్ న్యూస్ సూర్య: కార్మికుల సంక్షేమాన్ని కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు పట్టించుకోకుండా నిర్వీర్యం చేస్తున్నాయని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ మండి పడ్డారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ కార్మికుల హక్కుల సాధన కోసం ప్రభుత్వాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు నిర్మించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.కార్మిక మాసోత్సవాల్లో భాగంగా బాలసముద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్మృతివనం ఏకశిలా పార్కు వద్ద వివిధ కార్మిక సంఘాలతో కలిసి దాస్యం వినయ్ భాస్కర్ నేతృత్వంలో ధర్నా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలపై నిప్పులు చెరిగారు. కార్మికులు ఎదుర్కొంటోన్న వివిధ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలన్న ఉద్దేశంతోనే ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే ఉపసంహరించు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వేలాది మంది చిరు వ్యాపారుల కుటుంబాలను మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు వేధించడాన్ని ఆపేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చిరు వ్యాపారుల రక్షణ కోసం నాడు చట్టం తెచ్చేలా భారత రాష్ట్ర సమితి ఎంపీలు ఒత్తిడి తెచ్చారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ పాలనలో మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ పాలనలో వీధి వ్యాపారులకు అనేక రుణాలను, వెండింగ్ జోన్లను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. నాడు తెచ్చిన 2014 చిరు వ్యాపారుల రక్షణ చట్టాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, వరంగల్ మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. తెలంగాణాలోని కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక మంత్రిని కూడా నియమించకుండా ఏడాదిన్నర పాలన సాగించేసిందంటేనే కార్మికులపై వారికున్న చిత్తశుద్ధి అర్థం అవుతోందన్నారు. కార్మికులకు ఏమీ చేయని కాంగ్రెస్ భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులను మాత్రం మళ్లింపు చేసి కార్మికులను ముంచిందని మండిపడ్డారు. అసంఘటిత, సంఘటిత రంగంలోని కార్మికులకు సామాజిక,ఆర్థిక భద్రతలు కల్పించడంతో పాటు వారికి ఈఎస్ఐ సదుపాయాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మిక భవన్ కోసం కేటాయించిన 2600గజాల స్థలంలో కార్మిక భవనం నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని సూచించారు. బీడీకార్మికుల పింఛను విధానంలో 2014 అనే కటాఫ్ ను ఎత్తివేయాలన్నారు. స్కీమ్ వర్కర్లకు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు 26 వేల రూపాయల పింఛను అందించాలని పేర్కొన్నారు. జూన్ 9న దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెలో ప్రతీ ఒక్క కార్మిక సంఘం ప్రతీ కార్మికుడూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.పోరాటాలతోనే మన హక్కులు సాధించుకోగలమని, ఉద్యమాలతోనే నిరంకుశ ప్రభుత్వాల మెడలు వంచగలం అని వినయ్ భాస్కర్ పిలుపు నిచ్చారు. రానున్న రోజుల్లో కార్మికుల సమస్యలపై రక రకాల ఉద్యమాలతో దూసుకుపోదామని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల పొట్ట కొట్టిందని పేర్కొన్నారు. ఆటో కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు సంవత్సరానికి 12 వేల రూపాయల నగదు భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న ఆటో కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సంకు నర్సింగ్, సోదా కిరణ్, కార్యక్రమ కన్వీనర్ నాయిని రవి ఎంజాల మల్లేశం, ఈసంపల్లి సంజీవ,రవీందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, జయరాం, తేలు సారంగపాణి, రఘుపతి రెడ్డి, శివకుమార్, కాటపురపు రాజు, రాజారపు రాజు, బిక్షపతి, రఘు, కృష్ణ, రాజు, ఎండి ఇస్మాయిల్, గుంజ స్వామి, కొండయ్య రవి, మా తెలంగాణ ఆటో యూనియన్, ప్రతాపరుద్ర ఆటో యూనియన్ నాయకులు, భవన నిర్మాణ రంగ 14 రంగాల నాయకులు, చిరు వ్యాపారులు, పెద్ద ఎత్తున కార్మికులు హాజరయ్యారు.



## బిఆర్ఎస్ నాయకుల సంబరాలు



కాటారం, మే 31, మేజర్ సూర్య న్యూస్ : మండల కేంద్రంలోనీ అంబేద్కర్ కూడలిలో బిఆర్ఎస్ నాయకులు టపాకాయలు పేల్చి సంబరాలు జరిపారు..మంథని నియోజక వర్గంలో సంచలనం సృష్టించిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడి అరెస్ట్ పై మంథని బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్ట మధుకర్ వెంటనే స్పందించి బెయిల్ పై విడుదల చేయించినట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అరెస్టు విషయం తెలిసిన వెంటనే స్పందించి పుట్ట మధు స్వయంగా హైదరాబాద్ వెళ్లి లాయర్లతో మాట్లాడి బెయిల్ పై బయటికి తీసుకొన్చినట్లు నాయకులు వివరించారు.,ప్రజలతో పాటు కార్యకర్తలనీ కంటికి రెప్పల కాపాడుకున్న మాజీ ఎమ్మెల్యే మధు శనివారం కాటారం కి వచ్చిన సందర్భంగా స్వాగతం పలికి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జక్కు రాకేష్, సడవలి, జక్కు శ్రావణ్, రామిళ్ళ రాజబాపు, కొండ గొర్ల వెంకటస్వామి, సోషల్ మీడియా ఇన్చార్జ్ వంగల రాజేంద్ర చారి, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ అనంతరం ప్రశాంత జీవితం గడపాలి

### జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె

### ఉద్యోగ విరమణ పొందిన ఇద్దరు పోలీసు అధికారులకు సన్మానం

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మే 31 మేజర్ న్యూస్: పదవి విరమణ పొందిన పోలీసు అధికారులు అనంతరం కుటుంబ సభ్యులతో ప్రశాంత జీవితం గడపాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె అన్నారు.పోలీస్ శాఖలో 36 ఏళ్లుగా సేవలందించి శనివారం ఉద్యోగ విరమణ పొందిన ఇద్దరు ఏఎస్సైలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే ఘనంగా సత్కరించి, గృహోపకరణాలు అందజేశారు. భూపాలపల్లి పోలీస్ స్టేషన్ లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న పల్నాటి సాంబయ్య, గణపురం పోలీస్ స్టేషన్ ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న పోరిక రతన్ సింగ్ ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. సుమారు 36 ఏళ్ల పాటు పోలీసు శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారుల అనుభవాలను పోలీసు శాఖలో నూతనంగా భర్తీ అయిన అధికారులు సిబ్బంది, స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. పోలీసు శాఖ నుండి ఉద్యోగ విరమణ పొందిన అధికారులు, సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఎస్పీ సూచించారు. విశ్రాంత ఉద్యోగులు తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఈ సందర్భముగా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ ఏ నరేష్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రత్నం, శ్రీకాంత్, కిరణ్, పోలీసు అధికారుల సంఘం నేత యాదిరెడ్డి, ఉద్యోగ విరమణ ఏఎస్సైల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





### ఏఎస్ఐ పల్నాటి సాంబయ్య,ను సన్మానించిన సీఐ,ఎస్ఐ

భూపాలపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తూ శనివారం పదవి విరమణ పొందిన పల్నాటి సాంబయ్య దంపతులను భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ ఎస్ఐ మచ్చ సాంబమూర్తిలు ఘనంగా సన్మానించారు.

# భూసార పెంపుకుపచ్చిరొట్టె, జిలుగు విత్తనాల వాడకాన్ని అలవర్చుకోవాలి




### ఎఫర్ట్ సంస్థ ప్రతినిధి రవీందర్

నెల్లికుదురు మే31 మేజర్ న్యూస్(సూర్య) క్రిమిసంహారక మందులు అధికంగా వాడుతూ భూసారాన్ని తగ్గిస్తున్నారని భూసారాన్ని పెంచడానికి పచ్చిరొట్టె,జీలుగు విత్తనాలను వినియోగించాలనిఎఫర్ట్ సంస్థ ప్రతినిధి రవీందర్ అన్నారు.శనివారం మండలంలోనిఎర్రబెల్లి గూడెం క్లస్టర్ రైతు వేదికలో ఐ టి సిబిఎం ఎస్ కే భద్రాచలం వారి సహకారంతోకన్వర్జెన్సీ కార్యక్రమంలో భాగంగాఎఫర్ట్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు పచ్చిరొట్టె,ఎరువుల వాడకంపై అవగాహన కల్పించి,రాష్ట్ర ప్రభుత్వం అందించే జీలుగు విత్తనాలనుపంపిణీ చేశారు.అనంతరం ప్రతినిధి రవీందర్ తో కలిసిక్లస్టర్ వ్యవసాయ అధికారి చందనమాట్లాడుతూరైతులు గత కొన్ని సంవత్సరాలుగారసాయనిక క్రిమిసంహారక మందులు వాడుతున్నారనితద్వారా భూమి పోషక విలువలను కోల్పోయిసరైన దిగుబడి ఇవ్వలేకపోతున్నాయనిఅన్నారు.దీనికి ప్రత్యామ్నాయంగాభూసారం పెంపొందించడానికి ప్రభుత్వంఅందిస్తున్న జనుము,జీలుగు,పచ్చి రొట్టెలను పంటలకు చల్లుకోని,45 రోజుల తర్వాత కలియ దున్నడం వలనభూమిలో కలిసిపోయి సారవంతంగా మారుతుందని,దానితో అధిక దిగుబడును అందుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలోప్రాథమిక వ్యవసాయసహకార సంఘ సిబ్బందిరవీందర్,మహేష్, గాదె అశోక్, శ్రీను,ప్రశాంత్, భూక్యరాజు తదితరులు పాల్గొన్నారు.

## మీసేవ సిఎస్సి కేంద్ర్రాలను పరిశీలించిన తహసిల్దార్ చందా నరేష్

నెల్లికుదురు మే 31 మేజర్ న్యూస్(సూర్య) మీసేవ కేంద్రాలలోప్రజలకు అందుతున్నసేవల నాణ్యతలో ప్రత్యేక దృష్టి పెట్టాలని తహసిల్దార్ చందా నరేష్ అన్నారు.శనివారం మండలంలోనిమీసేవ కేంద్రాలను కామన్ సర్వీస్ సెంటర్లనుతహసిల్దార్ చందా నరేష్ పరిశీలించి ప్రభుత్వ సేవల తీరుపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల పట్ల సేవల తీరుపై నాణ్యత,సిబ్బంది ప్రవర్తన, సమయపాలన, సౌకర్యాల నిర్వహణ తదితర అంశాలపై పరిశీలించామని అన్నారు. ప్రజలకు అందించే ముఖ్యమైన సేవలలోఆధార్ సేవలు,ఆదాయ కుల ధృవీకరణపత్రాలు,రేషన్ కార్డ్ అప్డేట్,పెన్షన్లు, రైతుబంధుసంబంధిత సేవలపైసమీక్ష సమావేశం చేయడం జరిగిందని అన్నారు.కేంద్రాలలోసేవల జాబితాబోర్డులుస్పష్టంగా ప్రదర్శించాలనిఅన్నారు. సేవలపై ప్రజలు వేచి ఉండేందుకుసరైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు.ప్రభుత్వ పథకాలుప్రజలకు నేరుగా చేరేందుకుమీసేవ కేంద్రాలుకీలక వేదికలుగా నిలవాలనిఆకాంక్షించారు.



## సిఎం ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకము కొరకు దరఖాస్తులు ఆహ్వానం

### -బి. శ్రీనివాస్



మహబూబాబాద్, మే.31 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్రంలోని అల్ప సంఖ్యాక వర్గాల (ముస్లిములు, క్రైస్తవులు, బౌద్ధులు, సిక్కులు, జైనులు, పార్శీలు) వారు విదేశాలలో పై చదువుల నిమిత్తము సి.ఎం. ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకము ద్వారా పోస్ట్ గ్రాడ్యుయేషన్/డాక్టొరల్ స్టడీస్ కొరకు అమెరికా, ఆస్ట్రేలియా, లండన్, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, సౌత్ కొరియా, న్యూజిలాండ్, సింగపూర్ దేశాలలో చదువుటకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి బి. శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

01 జనవరి 2025 నుండి 30 జూన్ 2025 మధ్య కాలంలో (స్ప్రింగ్ సీజన్ 2025) అడ్మిషన్ తీసుకున్న, అర్హత కలిగిన అభ్యర్థులు %ఙఙ్.వశ్రీఖఅ-స్త్రుఖుఅఖువఝుఖం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవలన్నారు. ఆన్ లైన్ లో సమర్పించిన దరఖాస్తు, జతపత్రాలు జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి, మహబూబాబాద్ కార్యాలయములో సమర్పించాలని తెలిపారు. విద్యార్థుల తల్లితండ్రుల వార్షిక ఆదాయము రూ.5 లక్షల లోపు ఉండాలని,ఇట్టి పథకము క్రింద ఎంపిక చేయబడిన ప్రతి విద్యార్థికి స్కాలర్ షిప్ / ఆర్థిక సహాయము క్రింద %=ం%.20,00,000-00 (ఇరవై లక్షలు) రెండు విడుతలలో చెల్లించబడునని, విమాన ప్రయాణ చార్జీలు 60,000-00 (అరవై వేలు) మించకుండా చెల్లించబడునన్నారు. దరఖాస్తులు ఆన్ లైన్ 01-06-2025 నుండి 30-06-2025 సా. 5.00 గం. ల వరకు నమోదు చేసుకొనవలెనన్నారు.ఆన్ లైన్ లో సమర్పించిన దరఖాస్తు జతపత్రాలు జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి, మహబూబాబాద్ కార్యాలయములో సమర్పించుటకు చివరి తేదీ 31-07-2025. వివరాలకు జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి, మహబూబాబాద్, జిల్లా మైనారిటీల సంక్షేమ కార్యాలయం రూమ్ నెంబర్ ఎఫ్ 17 లో ఫోన్ నం. 9182540680 లలో సంప్రదించగలరన్నారు.

### నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

### - ఎస్సై సంతోష్

### లైసెన్స్ కలిగిన షాపులోనే విత్తనాలు కొనుగోలు చేయాలి

### - మరిపెడ ఏవో వీరా సింగ్






మరిపెడ,మే 31,మేజర్ న్యూస్(సూర్య):లైసెన్స్ కలిగిన షాపులోనే విత్తనాలు కొనుగోలు చేయాలని మరిపెడ ఏవో వీరా సింగ్ అన్నారు.శనివారం ఆయన మరిపెడ ఎస్సై సంతోష్ తో కలిసి విత్తనాల షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని లైసెన్స్ కలిగిన షాపుల్లోనే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు.మరిపెడ పట్టణంలోని పలు షాపులలో విత్తనాల స్టాక్ రికార్డులను లైసెన్ సంబంధించిన పత్రాలను పరిశీలించారు. రైతులు లూజ్ విత్తనాలు కలిగిన ప్యాకెట్లను కొనుగోలు చేయరాదని కొనుగోలు చేసిన తర్వాత బిల్లు రసీదు తీసుకొని జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని వారు అన్నారు

### డల్లస్ లో జరిగే తెలంగాణ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలి

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



పాలకుర్తి మే 31 మేజర్ న్యూస్ (సూర్య) అమెరికాలోని డల్లస్ లో జరిగే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు డల్లాస్ లోని తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం డల్లస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేసి తెలంగాణ ఘన కీర్తిని చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. అమెరికాలో ఉన్న ఎన్నారైలు తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి,నాయకులు ఎర్రం రెడ్డి తిరుపతిరెడ్డి, వీరారెడ్డి దామోదర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## బమ్మెర గ్రామ మాజీ సర్పంచ్ సతీమణి ధార శశిరేఖ మృతి పట్ల ఘన నివాళ్లు అర్పించిన బి ఆర్ యస్ నాయకులు



పాలకుర్తి మే 31 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం బమ్మెర గ్రామానికి చెందిన 20 సంవత్సరాలు ఏకధాటిగా గ్రామ సర్పంచ్ గా చేసిన కి "శే ధార సోమయ్య సతీమణిధార శశిరేఖ మరణించినఈ విషయం తెలుసుకొన్న పాలకుర్తి సొసైటీ చైర్మన్బొబ్బల అశోక్ రెడ్డి, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి లు వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి వెంట జరుపుల బాలు నాయక్,కమ్మగాని నాగన్న,జోగు గోపి,దండెబోయిన నాగమల్లు,బత్తిని కుమార్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా కురవి పి. ఎస్సై .




కురవి మే 31,మేజర్ న్యూస్ (సూర్య ):నిరుపేద కుటుంబానికి అండగా కురవి పి. ఎస్సై జి వి కృష్ణారెడ్డి అండగా నిలిచారు. శనివారం కురవి మండలం తులిస్య తండా గ్రామపంచాయతీ పరిధిలోని భధ్రు తండ లోమాదు రమేష్ రాజేశ్వరి ల కుటుంబానికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, మరికొంత ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమం లో తులిస్య తండా మాజీ సర్పంచ్ మూడ్ అరుణ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### రజోత్సవ సభకు తరలి వెళ్లిన జర్నలిస్టు లు....




మహబూబాబాద్ మే 31 మేజర్ న్యూస్ (సూర్య) హైదరాబాదులో జరిగే టి యు డబ్ల్యూ జే హెచ్143 రజోత్సవ సభకు మహబూబాబాద్ జిల్లా కేంద్రం నుండి జర్నలిస్టు లు భారీగా తరలి వెళ్లారు. ఎమ్మెల్సీ రవీంద్రరావు జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా రవీంద్రరావు మాట్లాడుతూ జర్నలిస్టులు అందరూ ఐక్యంగా ఉంటూ తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని సూచించారు. జర్నలిస్టులకు ఏ ఆపద వచ్చిన తాను ఆదుకుంటానని హామీ ఇచ్చారు. హైదరాబాదుకు తరలి వెళ్లే వారిలో జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య, కో కన్వీనర్ లు గాడి పెల్లి శేఖర్, ఎండి గౌస్ పాషా,పట్టణ అధ్యక్షులు హనుమండ్ల రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎన్ కరుణాకర్, ఉపాధ్యక్షులు ఇరుకుల కిరణ్, ఏ.వెంకన్న, కోశాధికారి తప్పెట్ల రాజు, గుంటి శ్రీధర్, తోకల రామచందర్, సీనియర్ జర్నలిస్ట్ లు దేవేంద్ర చారి, ఇండ్ల మహేష్,సీతారాం, కుమార్,టి శ్రీనివాస్, మనోహర్,తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం ప్రజల కోసమే సంజీవ్ నాయక్...!






**-ప్రజా సమస్యలపై తలుపు తడితే నీనున్నా...!**

**-మాట ఇస్తే...పని అయ్యేదాకా...వారి వెంటే..**

**-ఆ నాయకుడే...! సంజీవ్ నాయక్.**

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య మే 31.నిత్యం ప్రజల మధ్యన ఉండి ప్రజాసేవకే తన రాజకీయ జీవితం అంకితం చేసే బిఆర్ఎస్ నాయకుడు సంజీవ్ నాయక్.మాట తప్పని ప్రజా నాయకుడు...మరికొందరికి ఆశ..శ్వాస. ప్రజల కోసం కష్ట పడటం, పదవుల కోసం కాకుండా నమ్మిన సిద్ధాంతం కోసం,ఇచ్చిన మాటను నిలుపుకోవడం కోసం ఆయన పడిన కష్టం నచ్చిందని అభిమానులు చెప్తారు. ఎన్నో మంచి పనులతో ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన అజాత శత్రువు ఆయన. అందరినీ కలుపుకుపోయిన..అందరితో కలిసిపోయిన నాయకుడు.సంజీవ్ నాయక్ రాజకీయ జీవితం 2006 లో సర్పంచ్ గా ఎన్నికవడంతో మొదలైంది.2019 టిఆర్ఎస్ పార్టీ తరఫున జెడ్పిటిసి గా చివ్వేంలా మండలం నుండి ఎన్నికయ్యారు,2013 సంవత్సరంలో తెలంగాణ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ ను స్థాపించారు.ఎల్ఎచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా 2010 నుండి2014 వరకు పని చేశారు.తెలంగాణ ఉద్యమంలో స్వామి గౌడ్, కోదండరాం వంటి ఉద్యమ నాయకులతో పనిచేశారు.ఆ తర్వాత తెలంగాణలో గిరిజనులకు పోడు భూములకు పట్టాలు ఇప్పించడం కోసం విశేష కృషి చేశారు.సంజీవ్ నాయక్ పోరాట ఫలితంగా గిరిజనులకు పోడు పట్టాలు మంజూరు అయ్యాయి. జీ ఓ నెంబర్ 33 ద్వారా గిరిజన సహోదరులకు 10 శాతం రిజర్వేషన్ కోసం కృషి చేసి ప్రభుత్వం ద్వారా ప్రకటన చేపించారు.తెలంగాణలో గిరిజన తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చెయ్యడం కోసం కృషి చేసి సాధించారు.గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ప్రభుత్వమే అధికారికంగా జరిపేందుకు సంజీవ్ నాయక్ కృషి చేశారు.ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు మాజీ ముఖ్య మంత్రి కే. చంద్రశేఖర్ రావు సహాయ సహకారాలతో సాధించారు.ఎన్నో అభివృద్ధి పనులు చేసిన నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారు. తెలంగాణ ఉద్యమ కాలంలో పాత నల్గొండ జిల్లాలో ముందు వరుసలో నిలబడి ఉద్యమించారు.ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరిన ఆయన తన పనితీరుతో సీఎం కేసీఆర్ ప్రశంసలు అందుకున్నారు.ఆయన నడక మంచి వైపు%ొ%ఆయన ఓర్పు మార్పు వైపు%ొ%ఆయన తపన ప్రజల కోసం. నీతి–నిజాయితీ ఆయన బలం. మంచితనం, మానవత్వం ఆయన బలగం. ఇచ్చిన మాట కోసం మాట తప్పని నాయకుడు.. పేద ప్రజల గుండె చప్పుడు..న్యాయం కోసం, నిజం కోసం, మంచి కోసం జీవితమంతా నిక్కచ్చి పోరాడే నాయకుడు.రాజకీయాల్లో చురుకుగా ఉంటు ప్రజాసేవలో ఎప్పుడూ ముందుండేవారు.తన చివరి శ్వాస వరకు ప్రజల సంక్షేమం కోసమే కృషి చేసే నాయకుడు సంజీవ్ నాయక్.

## ఆరోగ్యానికి ఎంతో అవసరం యోగ

**ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ రవికుమార్,**

పెద్దవంగర, మే 31, (సూర్య న్యూస్)మానవ జీవితం ఆరోగ్యంగా ఉండాలంటే యోగ ఎంతో అవసరమని ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ రవికుమార్ అన్నారు. శనివారం మండలంలోని వడ్డెకొత్తపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మరియు ఆయుర్వేద వైద్యశాల నందు అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా ఆయుర్వేద వైద్యశాల యోగ ఇన్స్ట్రక్టర్ కేశబోయిన శ్రీనివాస్ గ్రామ ప్రజలకు యోగ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ ప్రతి మానవుడు ఆరోగ్యంగా ఉండాలంటే యోగాసనాలు ఎంతో అవసరం అని, యోగ చేయడం వలన ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని, ప్రతి ఒక్కరు రోజు యోగా చేయడం మంచిదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు రజిత, హేమలత, అంగన్వాడీ టీచర్లు అరుణ, సుకన్య, యువతీ యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ



పెద్దవంగర, మే 31, (సూర్య న్యూస్)మండలంలోని పోచారం గ్రామం బత్తాయి తోట తండాకు చెందిన బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకుడు ధరావత్ దేవేందర్ వారి తాత ధరావత్ దూల్యా నాయక్ శుక్రవారం మరణించగా వారి పార్థివదేహానికి శనివారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈదురు ఐలయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్త కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కూకట్ల వీరన్న, సునావత్ లక్ష్మీ బాలునాయక్, నాయకులు సీతారాం, శంకర్, కూకట్ల వెంకన్న, భీమయ్య, జేత్రాం, సోమయ్య, లింగన్న, సజ్జన్, రమేష్, మాన్యా నాయక్ ఉన్నారు.

# యోగా తో మానసిక దృఢత్వం. సీనియర్ మెడికల్ అధికారి పి. కిరణ్




కురవి,మే 31 మేజర్ న్యూస్ (సూర్య):యోగా తో మానసిక దృఢత్వం పెంపొందించుకోవొచ్చని జిల్లా సీనియర్ మెడికల్ అధికారి పి. కిరణ్ అన్నారు. శనివారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు అంతర్జాతీయ యోగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆయుష్ హెూమియో విభాగం, మన్నెగూడెం ఆధ్వర్యంలో యోగా పట్ల ప్రజల్లో చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... మానవ జీవితంలో ఎన్నో ఇబ్బందులు వస్తు ఉంటాయని యోగాను అలవర్చుకోవడం తో వాటి నుండి ఉపశమనం పొందడమే కాకుండా మనసుకి ఎంతో ఉల్లాసంగా ఉంటుందని ఆయన అన్నారు.ప్రాణాయామం ,యోగ నిద్ర పద్ధతుల ద్వారా కోపం నిద్రలేమి నిరాశపై యోగా ఆసనాల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీపీయం శ్రావణ కుమార్,మన్నేగుడెం మెడికల్ ఆఫీసర్ రచన ,ప్రభుత్వా హెూమియోపతి డిస్పెన్సరి ఫార్మసీస్ట్ మేరీ దీవెన , యస్.సి. యస్ వీరన్న మరియు యోగా ఇన్స్ట్రక్టర్లు అనుముల నరేష్, మౌనిక, ఆశ వర్కర్ విజయ లక్ష్మి, అరుణ,మంగమ్మ,ఏ ఎన్ఎం గోవిందం,విద్యార్థులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## సత్యవతి రాథోడ్ ను పరామర్శించిన టి యు డబ్ల్యు జె హెచ్ 143 యూనియన్ సభ్యులు



మహబూబాబాద్ మే 31 మేజర్ న్యూస్ (సూర్య)ఇటీవల మోకాలకు శాస్త్ర చికిత్స చేయించుకొని హైదరాబాదులోనీ వారి స్వగృహనికి చేరుకున్న మాజీ మంత్రి,మాజీ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ ను శనివారం టి యు డబ్ల్యు జే హెచ్ 143 యూనియన్ జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య , కో కన్వీనర్లు గాడి పెల్లి శేఖర్, ఏం డి.గౌస్ పాషా,పట్టణ అధ్యక్షులు అనుమాండ్ల రామకృష్ణారెడ్డి ల ఆధ్వర్యంలో పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎన్ కరుణాకర్, ఉపాధ్యక్షులు ఇరుకుల కిరణ్, ఏ వెంకన్న, కోశాధికారి తప్పెట్ల రాజు, గుంటి శ్రీధర్, తోకల రామచందర్, గో సీనియర్ జర్నలిస్ట లు,దేవేంద్ర చారి, ఇండ్ల మహేష్, సీతారాం, అంబాల కుమార్, తక్కలపల్లి శ్రీనివాస్,మనోహర్, మాదాస్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ మరియు సీడ్స్ దుకాణాలను తనిఖీ చేసిన మండల టాస్క్ ఫోర్స్ టీం..






ఆత్మకూరు, మే 31 ,మేజర్ న్యూస్ (సూర్య ):ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి పొనుగోటి యాదగిరి, ఆత్మకూరు సిఐ ఆర్ .సంతోష్, ఎస్సై టీ. తిరుపతి ఆధ్వర్యంలో శనివారం ఆత్మకూరు మండల టాస్క్ ఫోర్స్ టీం మండలంలోని ఆత్మకూరు గూడెప్పాడు పలు విత్తన దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా దుకాణాలలో ఉన్న వివిధ రకాల కంపెనీ విత్తనాలు, స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కులు,ఇన్వైసులు లైసెన్సులు, స్టాక్ బోర్డు, గోదాములను తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..డీలర్లు విత్తన చట్టం 1966 ప్రకారం వారి యొక్క క్రయవిక్రయాలు జరుపుకోవాలని,ప్రతి రైతుకు విధిగా బిల్లులు ఇవ్వాలని, ప్రభుత్వ అనుమతి పొందిన విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని సూచించారు. రైతులకు కనిపించే విధంగా, లైసెన్సులు,స్టాక్ బోర్డు, మేయింటైన్ చేయాలని తెలిపారు. ఎవరైనా డీలర్లు నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే,విత్తన చట్టం 1966 ప్రకారం చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సిఐ ఆర్ సంతోష్, ఎస్ ఐ టీ. తిరుపతి ,మండల వ్యవసాధికారి పొనుగోటి యాదగిరి, కే. శ్రీనివాస్ మొదలగు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన




## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి - జూనియర్ సివిల్ కోర్టు జడ్జి దామెర ధీరజ్ కుమార్

దంతాలపల్లి,మే 31 (సూర్య న్యూస్): హైకోర్టు,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మహబూబాబాద్ ఆదేశాల మేరకు తొర్రూర్ మండల లీగల్ సెల్ అథారిటీ చైర్మన్, తొర్రూర్ జూనియర్ సివిల్ జడ్జి దామెర ధీరజ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం దంతాలపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో విద్యార్థులకు,గ్రామస్తులకు న్యాయ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, గాంజా కేసుల పాలు కావద్దని, హత్య కేసు కంటే ప్రమాదకరమని గాంజా బారిన పడిన యువత జీవితం నాశనం అవుతుందని అటువంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని యువతకు సూచించారు. పాఠశాల స్థాయి నుండి చట్టాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు.రైతులకు భూముల కొనుగోలు,ఎరువుల కొనుగోలు విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. రైతులు తమకున్న సందేహాలు వ్యక్తం చేసినప్పుడు వారి సమస్యల పరిష్కారానికి ఎవరిని సంప్రదించాలో వివరించారు. తెల్ల రేషన్ కార్డు ఉండి వార్షిక ఆదాయం సంవత్సరానికి మూడు లక్షల లోపు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచిత న్యాయ సేవ అందుతుందని అందుకు తొర్రూరు కోర్టును సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు,ఎజీపి శ్రీనివాస్,కోర్టు కానిస్టేబుళ్లు రాజారాం, బావ్ సింగ్,గణేష్,న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ,ఉద్యమాలకు దక్కిన గుర్తింపు



## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సోమారపు లింగయ్య

దంతాలపల్లి,మే 31 (సూర్య న్యూస్): మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపకులు మంద కృష్ణకి పద్మశ్రీ అవార్డు రావడం ఉద్యమాలకు దక్కిన గుర్తింపుగా మాదిగ జాతి భావిస్తుందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సోమారపు లింగయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పద్మ పురస్కారాలు 2025 ప్రధానోత్సవంలో భాగంగా న్యూ ఢిల్లీలో వ్యక్తిగత విభాగంలో తెలంగాణ నుండి ప్రజా వ్యవహారాల రంగంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా మంద కృష్ణ పద్మశ్రీ అవార్డు తీసుకొని స్వస్థలమైన వరంగల్ కు వస్తున్నందున ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ఘన స్వాగతం పలకడానికి భారీ ఎత్తున తరలి వెళ్తున్నట్లు తెలిపారు. గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ను స్థాపించి రిజర్వేషన్ కొరకు పోరాటం చేసిన మందకృష్ణకు పద్మశ్రీ రావడం యావత్ మాదిగ జాతి గర్విస్తుందని అన్నారు.

సూర్య

ఆదివారం 01 జూన్ 2025

## బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం కోసం షెడ్యూల్డ్ కులముల విద్యార్థుల నుండి ధరఖాస్తుల ఆహ్వానం



మహబూబాబాద్,మే.31 మేజర్ న్యూస్ (సూర్య)2025-26 సంవత్సరమునకు గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం పథకం క్రింద 1 వతరగతి, 5 వతరగతు లలో ప్రవేశము కల్పించుటకు గాను ఈ జిల్లాకు 1వతరగతికి 47 సీట్లు,5వ తరగతికి 50 సీట్లు కేటాయించబడినవి. కావున షెడ్యూల్డ్ కులమునకు చెందిన విద్యార్థిని/ విద్యార్థులు 02 జూన్ 2025 నుండి 16 జూన్ 2025 వరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యుల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎం. నరసింహస్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు పుట్టిన తేది ద్రువీకరణ పత్రము (మున్సిపల్ కార్పోరేషన్ / మున్సిపల్ బోర్డు/ తహసిల్దార్) ల ద్వారా జారిచేయబడినది. వయస్సు1వ తరగతికి ( 01.09.2019 నుండి 31.08.2020 మధ్య జన్మించిన వారు,5వ తరగతికి ( 01.09.2015 నుండి 31.08.2016 మధ్య) జన్మించిన వారు మాత్రమే అర్హులనీ తెలిపారు.ఒక కుటుంబములోఒక విద్యార్థిని/ విద్యార్థికి మాత్రమే ఈ పథకము క్రింద అర్హులన్నారు.. (ఒక కుటుంబంలో ఒక విద్యార్థి / విద్యార్థిని ఈ స్కీం క్రింద చదివినచో ఇంకొకరికి అప్లై చేయకూడదు) ధరఖాస్తు చేసుకొనుటకు కావలిసిన పత్రములు1) ఆధార్ కార్డ్2) ఒరిజినల్ ఆదాయ సర్టిఫికేట్ (గ్రామీణ ప్రాంతం వారికి రూ. 1,50,000/-లు, పట్టణ ప్రాంతం వారికి రూ. 2,00, 000/-)3) కులము సర్టిఫికేట్4) రేషన్ కార్డ్5) స్టడీ సర్టిఫికేట్6) నివాసం సర్టిఫికేట్7) అనాధ పిల్లలు అయినచో తల్లిదండ్రుల మరణ వివరములు (సంబంధిత పత్రము జతపరచవలెను)8) జోగిని, వెట్టిచాకిరి పిల్లలు అయినచో ధృవీకరణ పత్రము ప్రొసిడింగ్ నెంబర్ జతపరచవలెనని,దరఖాస్తు ఫారముల కొరకు షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ మహబూబాబాద్ జిల్లా సమీకృత కార్యాలయం రెండవ అంతస్తు (రూమ్. నెం.17) లో సంప్రదించగలరన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### దేవరుప్పుల తహశీల్దార్ ఆడెపు అండాలు

దేవరుప్పుల మే 31 మేజర్ న్యూస్ (సూర్య):భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని శనివారం దేవరుప్పుల తహశీల్దార్ ఆడెపు అండాలు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. భూ భారతి చట్టం (2025) అమలులో భాగంగా, జూన్ నెల 3వ తేదీ నుంచి మండలంలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూ యజమానులు, రైతులు తమ భూమి రికార్డుల యందు ఏమైనా తప్పులు ఉన్నా, లేదా అర్హత ఉండి రెవెన్యూ రికార్డుల యందు పేర్లు నమోదు కాకపోయినా, మరి ఇతర భూ సమస్యలు ఉన్నా రెవెన్యూ సదస్సుల్లో రైతులు సమస్యల పరిష్కారం కోసం మీ గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు చేసుకుంటే పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని సూచించారు. భూ సంబంధిత సమస్యలకు సంబంధించిన అర్జీలను తహశీల్దార్ కార్యాలయంలో కూడా అందించవచ్చన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కోరారు.

# కేటీఆర్ తో కేసముద్రం వాసి గునిగంటి ఉదయ్..



కేసముద్రం, మే 31:బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,తెలంగాణ మాజీ ఐటీ పరిశ్రమల మంత్రి కేటీఆర్ మే 30న యుకె లోని కోవెంట్రీలోని వార్విక్‌లో

పి.డి.ఎస్.ఎల్ (ప్రాగ్మాటిక్ డిజైన్ సొల్యూషన్ లిమిటెడ్) యొక్క కొత్త సౌకర్యాన్ని ప్రారంభించారు.మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీకీ చెందిన ఎలక్ట్రికల్ షాప్ కు చెందిన ప్రముఖ వ్యాపారి గునిగంటి అశోక్ కుమారుడు గునిగంటి ఉదయ్ కిరణ్ ఇటీవల పై చదువుల నిమిత్తం ఎమ్మెస్ చేసేందుకు యూకే వెళ్లి కవంట్రీ యూనివర్సిటీలో చదువుతు న్నాడు. ప్రాగ్మాటిక్ డిజైన్ సొల్యూషన్స్ లిమిటెడ్ (పిడిఎస్ ఎల్) అనేది యూకే ఆధారిత ఇంజనీరింగ్ సేవల సంస్థ, ఇది మెక్‌లారెన్,ఆస్టన్ మార్టిన్, జాగ్వార్ ల్యాండ్ రోవర్ వంటి ప్రముఖ ఆటోమోటివ్ కంపెనీలకు మద్దతు ఇస్తుంది. పిడిఎస్-ఎల్ డైరెక్టర్ క్రాంతి పుప్పాల వర్కింగ్ ప్రెసిడెంట్‌ను తమ సౌకర్యాన్ని ప్రారంభించ డానికి ఆహ్వానం పంపారు.ఈనేపథ్యంలో ఆ కార్యక్రమంలో విద్యార్థిగా పాల్గొన్న గునిగంటి ఉదయ్ కుమార్ కేటీఆర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా కేటీఆర్ ఉదయ్ తో మాట్లాడుతూ ఇక్కడి యూనివర్సిటీలో బాగా చదివి ఇక్కడ నేర్చుకున్న విజ్ఞానాన్ని తెలంగాణకు వచ్చి అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని సూచించినట్లు ఉదయ్ తెలిపారు.కేటీఆర్ ను కలవడం పట్ల ఉదయ్ కిరణ్ సంతోషం వ్యక్తం చేశారు.

# తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్లపై చలో గన్ పార్క్

### జెండా ఊపి ప్రారంభించిన కార్నల్ మాజీ ఆర్మీ రిటైర్డ్ డాక్టర్ మాచర్ల బిక్షపతి

పాలకుర్తి మే 31 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్ష వేదిక రాష్ట్ర చైర్మన్ గోధుమల కుమారస్వామి పిలుపు మేరకు పాలకుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్ష వేదిక మండల అధ్యక్షులు సింగ మహేందర్ రాజు ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో శనివారం తలపెట్టిన చలో గన్ పార్క్ తెలంగాణ ఉద్యమ అమరులకు కొవ్వొత్తుల నీరాజనం కార్యక్రమానికి కార్నల్ మాజీ ఆర్మీ రిటైర్డ్ డా" మాచర్ల బిక్షపతి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ"తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన అమరులకు జోహార్లు తెలుపుతూ తెలంగాణ మలిదశ ఉద్యమం కోసం పోరాడిన తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షాలు నెరవేరాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్ల మేరకు ప్రభుత్వం అన్నివిధాలుగా వారి ఆకాంక్షలను నెరవేర్చాలని



కోరారు ఉద్యమకారులకు ఎల్లప్పుడూ నా సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోసింగరపు దీపక్ గొట్టిముక్కల సుధాకర్ రెడ్డి, ఎడవెల్లి దండయ్య పబ్బతి రెడ్డి వెంకట్ రెడ్డి,గుగ్గిల ఎల్లయ్య,పానికర చేరాలు,నక్క సంజీవ,రేపాల అశోక్,నిరంజన్ రెడ్డి,కొత్తకొండ వాసు,లావిడియా రవి,గజ్జి సంతోష్,తమడపల్లి అన్వేష్ రెడ్డి,నారగాని సోమయ్య ఏడవెల్లి కోమురుమల్లు పాల్గొన్నారు

# జీలుగు విత్తనాల ధర పెంపుతో రైతులపై భారం..

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు...

కేసముద్రం, మే 31 :కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం అల్పుగొండ సావిత్రి అధ్యక్షత జరిగింది. ఈసందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు మాట్లాడుతూ..పచ్చిరొట్ట ఎరువుల కోసం, జీలుగులు గతంలో 1000 రూపాయలు లోపు ఉండే వాటిని 2100 పైగా పెంచారని,దీంతో రైతులపై భారం పడుతుందని అన్నారు. వ్యవసాయ అధికారుల దాడుల్లో క్వింటాళ్ల కొద్ది నకిలీ పత్తి విత్తనాలు పట్టుబడుతున్నాయని, వాటిని కొనుగోలు చేసిన రైతులు దిగుబడి రాక తీవ్రంగా నష్టపోతారని, అప్పులు చేసి పెట్టుబడి పెట్టి పంటలు పండక కౌలు రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితులు ఏర్పడతాయని,నకిలీ విత్తనాలను విక్రయించే దళారులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.ధాన్యం సేకరించిన రైతులకు క్వింటాలుకు రూ. 500 బోనస్, రైతుల ఖాతాల్లో జమ చేయాలని, ఇందిరమ్మ రైతు భరోసా అమలు చేయాలని,సకాలంలో పెట్టుబడుల కోసం సాయం అందించాలని అన్నారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రైతులకు పంట రుణాలు ఇవ్వాలన్నారు.కౌలు



రైతులను గుర్తించి కార్డులు ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరలు పెట్టుబడులకు కూడా సరిపోవని స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని సీటు ప్లస్ అదనంగా 50శాతం మద్దతు ధర చట్టం చేయాలని పాపారావు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న,మోడెం వెంకటేశ్వర్లు,జల్లే జయరాజు,నీరుటి జలంధర్,చందా వెంకన్న, సోమారపు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### కొత్త గూడ తహసిల్దార్, కె రాజు

కొత్త గూడ మే 31 మేజర్ న్యూస్ (సూర్య)భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడ తహసిల్దార్ కే రాజు అన్నారు.భూ భారతి చట్టం (2025) అమలులో భాగంగా, జూన్ నెల 03వ తేదీ నుంచి 20 వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూ యజమానులు, రైతులు తమ భూమి రికార్డుల యందు ఏమైనా తప్పులు ఉన్నా, లేదా అర్హత ఉండి రెవెన్యూ రికార్డుల యందు పేర్లు నమోదు కాకపోయినా, మరి ఇతర భూ సమస్యలు ఉన్నా రెవెన్యూ సదస్సుల్లో రైతులు సమస్యల పరిష్కారం కోసం మీ గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు చేసుకుంటే పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని సూచించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ కోరారు.



# ప్రతి కార్యకర్త స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి,





**-ప్రతి సంక్షేమ పథకం ప్రజలకు అందేలా చూడాలి,**

**-కష్టపడే వారికి సముచిత స్థానం దక్కుతుంది,**

**-పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి,**

పెద్దవంగర, మే 31, (సూర్య న్యూస్)కాంగ్రెస్ పార్టీ ప్రతీ కార్యకర్త రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. పెద్దవంగర మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశానికి హాజరైన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేయాలని, ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. గ్రామ పార్టీ అధ్యక్షులు,యూత్ అధ్యక్షులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, పార్టీ పదవుల్లో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు ప్రజలతో మమేకమై ఒకరికొకరు సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని సూచించారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అబద్ధపు ప్రచారాలను తిప్పి కొట్టాలని, ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ కుటుంబం కోసం కష్టపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్, మండల ఇన్చార్జ్ విజయపాల్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, డైరెక్టర్ ముత్యాల పూర్ణచందర్, నాయకులు పన్నీరు వేణు, దాసరి శ్రీనివాస్, రామ్ రెడ్డి, సంకే పెల్లి రవీందర్ రెడ్డి, ముత్తినేని శ్రీనివాస్,సీతారాం నాయక్, చిలుక దేవేంద్ర, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు ఉన్నారు.

## కాట్రపల్లి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల అందజేసిన ఎమ్మెల్యే..



కేసముద్రం, మే 31 :మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అందజేసిన కల్యాణ లక్ష్మి చెక్కులను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ బండారు వెంకన్న చేతుల మీదుగా కేసముద్రం మండల కళ్యాణ లక్ష్మి చెక్కుల లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాట్రపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు జల్లే యాకాంబరం, ఉపాధ్యక్షులు పుట్ట ప్రభాకర్,కల్యాణ లక్ష్మి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రజల్లో చైతన్యం నింపుతున్న జాగృతి పోలీస్ కళాబృందం

**- దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్**






దేవరుప్పుల మే 31 మేజర్ న్యూస్ (సూర్య):సమాజాన్ని పట్టి పీడిస్తున్న పలు సామాజిక రుగ్మతలపై జాగృతి పోలీస్ కళా బృందం సభ్యులు తమ ఆట పాట ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పిస్తూ ప్రజల్లో చైతన్యాన్ని నింపుతూ సత్ఫలితాలు సాధిస్తున్నారని ఎస్ఐ సృజన్ కుమార్ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశానుసారం శనివారం రాత్రి దేవరుప్పుల పోలీస్ స్టేషన్ పరిధిలోని చౌడూరు గ్రామంలో చదువు, రోడ్డు ప్రమాదాలు, డయల్ 100, బాల్య వివాహాలు, సిసి కెమేరాలు, గుట్కా గంజాయి డ్రగ్స్ వల్ల యువకులు వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని, మూఢ నమ్మకాలపై మేజిక్ షో, ముసలి తల్లి తండ్రులను మంచిగా చూసుకోవాలని, తదితర అంశాలపై పాటలు, సైబర్ క్రైమ్స్ నాటిక ద్వారా ప్రదర్శిస్తు1930 సైబర్ టోల్ నంబర్ గురించి ప్రజలకు వివరించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాగృతి పోలీస్ కళా బృందం సభ్యులు స్థానిక పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ దీపాల కాంతులతో ముస్తాబైన తహశీల్దార్ కార్యాలయం



దేవరుప్పుల మే 31 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఐఏఎస్ ఆదేశాల మేరకు దేవరుప్పుల తహశీల్దార్ కార్యాలయం విద్యుత్ దీపాల అలంకరణతో ముస్తాబు చేశారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా జాతీయ జెండాను ఎగుర వేయనున్నారు. ఈ సందర్భంగా మండలంలో ప్రభుత్వ కార్యాలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.

## 8మంది అరెస్ట్,పూచీత్తుపై విడుదల

**--ఎస్సై పిల్లల రాజు**



దంతాలపల్లి మే 31(సూర్య న్యూస్) మండలని పెద్ద ముప్పారం గ్రామం లో మే01న బరిసె గొంతులో దిగి మృతి చెందిన బానోతు రమేష్ మృతికి అదే గ్రామానికి చెందిన దామోదర్ రెడ్డి అనే వ్యక్తి పామాయిల్ గింజలు కోసే బర్సే గొంతులో దిగడంతో అట్టి విషయంపై అతని ఇంటి ముందు శవం తో ధర్నా చేసిన కేసులో 8 మందిని అరెస్టు చేసి సొంత పూచీ కత్తు పై విడుదల చేయడం జరిగిందని దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు తెలియజేశారు

# పొగాకు ఉత్పత్తుల వాడకం ఆరోగ్యానికి హానికరం...





### జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ

మహబూబాబాద్ మే 31 మేజర్ న్యూస్ (సూర్య)పొగాకు ఉత్పత్తులు వాడకం ఆరోగ్యానికి హానికరమని, అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయని శనివారము ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మహబూబాబాద్ జిల్లా కోర్టు ఆవరణలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమవేశానికి జిల్లా జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ ముఖ్య అతిథిగా పాల్గొనీ న్యాయశాఖ ఉద్యోగులందరికీ చేత మేము పొగాకు ఉత్పత్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించబోమని ప్రతిజ్ఞ చేయించారు. పొగాకు వాడడం వలన అనేక రకాలైనటువంటి జబ్బులు వస్తాయని అన్నారు. ఊపిరితిత్తుల క్యాన్సర్, నోటి క్యాన్సర్, గుండె జబ్బులు, స్ట్రోక్, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధి, ఇతర అనారోగ్యాలకు ఇది కారణమవుతుందన్నారు. పపొగాకులో ఉండే రసాయనాలు ఊపిరితిత్తులు, నోరు, గొంతు, అన్నవాహిక, మూత్రాశయం ఇతర అవయవాల్లో క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతాయనీ తెలిపారు. ధూమపానం వలన గుండెపోటు, స్ట్రోక్, అధిక రక్తపోటు, ఇతర గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుందనీ, ధూమపానం సంతానోత్పత్తిని తగ్గిస్తుంది, గర్భిణీ స్త్రీలలో గర్భధారణలో సమస్యలు వస్తాయని ధూమపానం మధుమేహం వచ్చే ప్రమాదాన్ని పెంచుతుందన్నారు. పొగాకు వాడకాన్ని మానేయడం ద్వారా ఈ ప్రమాదాల నుండి రక్షించవచ్చు, మంచి ఆరోగ్యం కోసం ప్రయత్నించవచ్చునీ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కృష్ణతేజ్, జిల్లా కోర్టు పరిపాలనాధికారి క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహంపై రాజకీయ లొల్లి..!



**గొడవకు తెర లేపుతున్న కాంగ్రెస్ నాయకులు**

**తెలంగాణ తల్లిది కాదు..కాంగ్రెస్ తల్లిది..**

**పాత విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని**

**బిఆర్ఎస్ శ్రేణుల ఆందోళన**

**కొత్త విగ్రహాన్ని ప్రతిష్టించి తీరుతామని**

**కాంగ్రెస్ నాయకుల శపథం**

**పిల్లర్ సెంట్రింగ్ ను కూలగొట్టి అత్యుత్సాహం**

**ప్రదర్శించిన బిఆర్ఎస్ శ్రేణులు**

**పోలీసులు,బిఆర్ఎస్ నాయకుల**

**మధ్య వాగ్వాదం, తోపులాట**

**బి ఆర్ యస్ యువనాయకుడు**

**జోగు గోపిని అరెస్టు చేసిన పోలీసులు**

**-విడుదల చేయాలని స్టేషన్ ముందు గులాబీ శ్రేణుల**

**ధర్నా**

**రోడ్డుపై కుర్చీలు వేసుకుని కూర్చున్నా కాంగ్రెస్ నాయకులు**

**పోలీసులు కాంగ్రెస్ కాపలాదారులా...? ప్రజా సేవకులా..!**

**ఆడబిడ్డలను అవమానించేలా చేసిన సీఎం రేవంత్**

**తెలంగాణ దార్శనికుడు కేసీఆర్**

**రానున్న రోజుల్లో కాంగ్రెస్ తల్లి విగ్రహానికి కూడా ముసుగు వేయాల్సి వస్తుంది**

**బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్**

పాలకుర్తి మే 31 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తిలో తొలగించిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయకుండా కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సన్నాహాలు చేస్తు రాజకీయ లొల్లికి తెర లేపుతున్నారని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ నాయకులు, పోలీసుల తీరుపై ఫైర్ అయ్యారు. పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని రోడ్డు విస్తరణలో భాగంగా తొలగించి తొర్రూరు కు వెళ్ళే రహదారిలో ఏర్పాటు చేసేందుకు గ్రామ పంచాయతీ సొంతం ఖర్చులతో పిల్లర్ ను ఏర్పాటు చేసారని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సీరెడ్డి లు విగ్రహం పేరుతో గొడవకు తెరలేపుతున్నారని ఆరోపించారు. పాత విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ శ్రేణులు శాంతియుతంగా ఆందోళన చేయగా కొత్త విగ్రహాన్ని ప్రతిష్టించి తీరుతామని కాంగ్రెస్ నాయకులు చెప్పడం సిగ్గుచేటని అన్నారు. చౌరస్తాలో ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా కాంగ్రెస్ నాయకులు దర్జాగా కుర్చీలు వేసుకొని కూర్చుని గొడవను రెచ్చగొట్టే విధంగా పిల్లర్ నిర్మాణాన్ని చేపట్టడం హేయమైన చర్య అన్నారు. పోలీసులు కాంగ్రెస్ పార్టీ కాపలదారులుగా పని చేస్తున్నారా లేక ప్రజారక్షకభటుల అని ప్రశ్నించారు.

తమ యువజన నాయకుడు జోగు గోపిని అక్రమంగా అరెస్టు చేశారని తక్షణమే విడుదల చేయాలని బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించామన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ తల్లి విగ్రహానికి కూడా ముసుగు వేయాల్సి వస్తుందన్నారు. ఆడబిడ్డలను అవమానించేలా చేసిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ అని పేర్కొన్నారు. తెలుగు తల్లి రూపాన్ని ఎందుకు మార్చారో ప్రభుత్వం వద్ద సమాధానం లేదన్నారు. కేసీఆర్ నమూనాలను చెరిపివేయడానికి రేవంత్‌రెడ్డి కంకణం కట్టుకున్నారని ఆరోపించారు. తెలంగాణ చరిత్రను తుడిచిపెట్టాలని చూస్తున్నారన్నారు. కేసీఆర్ అనవాళ్లు లేకుండా ఎవరూ ఏమీ చేయలేరన్నారు. తెలంగాణకు దార్శనికుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుంది

### మండల విద్యాశాఖ అధికారి ఏ రాందాస్




నెల్లికుదురు మే 31 మేజర్ న్యూస్ (సూర్య):ప్రభుత్వ పాఠశాలల్లోనే ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు మధ్యాహ్న భోజనం తదితర ఉచిత సౌకర్యాలు విద్యార్థులకు అందుబాటులో ఉంటాయని మండల విద్యాశాఖ అధికారి ఏ రాందాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలను పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని తల్లిదండ్రులు తమ తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించి ఆర్థికంగా ఇబ్బంది పడవద్దని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని తెలిపారు,పాఠశాలలు ప్రారంభం నాటికి విద్యార్థులకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మండలఎంఐఎస్ కోఆర్డినేటర్ ఎం.సుధాకర్,సిఆర్పిలు బి వీరస్వామి,ఏ భాస్కర్ రావు,డి రవి,బి కవిత,జె కవిత,ఐ ఈ ఆర్ పి యాకయ్య,మెసెంజర్ ఆర్ యాకయ్య తదితరులు పాల్గొన్నారు

## సిసిసి జనగామ యూట్యూబ్ ఛానల్ లో విడుదలైన ప్రజాకవి జి.వై.గిరి రాసిన రాబోయే రోజుల్లో పాట ప్రోమో





జనగామ. టౌన్ మే 31(సూర్య):-ప్రజాకవి జి.వై.గిరి రచించిన రాబోయే రోజుల్లో అనే అభ్యుదయ గీతాన్ని శనివారం సిసిసి జనగామ యూట్యూబ్ ఛానల్ లో ప్రోమో విడుదల చేశారు.ఈ విషయాలను శనివారం జనగామలో నిర్వాహకులు వెల్లడించారు.జనగామలోని జె ఎస్ కె మ్యూజికల్ రికార్డింగ్ స్టూడియో లో ప్రముఖ సంగీత దర్శకుడు చిలుమోజు సాయికిరణ్ సంగీతాన్ని అందించి రికార్డింగ్ చేశారు. ఛానల్ సిఇఓ, ప్రముఖ గాయకులు జి.కృష్ణ, గాయని గాయకులు మచ్చ రేష్మా, మారపాక దేవిక, అయిలా సోమనర్సింహచారి, పెట్లోజు సోమేశ్వరాచారి, రంగరాజు ప్రసాద్ తో కలిసి పాడారు. డి.ఒ.పి.,ఎడిటింగ్ శ్రీకాంత్ నాయక్ చేశారు. ఈ సందర్భంగా ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి మాట్లాడుతూవీడియో చిత్రీకరణ చేసి జి.వై. గిరి 21వ వర్ధంతి సందర్భంగా పాటను అప్లోడ్ చేస్తున్నామని అన్నారు. గతంలో ఛానల్ కార్యక్రమాలను వీక్షించి ఆదరించిన తీరుగానే ఈ పాటను ఆదరిస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. కల్చరల్ క్రియేటివ్ ఛానల్ జనగామ (సిసిసి జనగామ) ఛానెల్ ను సబ్స్క్రైబ్ చేసుకుని లైక్,షేర్, కామెంట్ చేయాలని కోరారు.

# అనారోగ్యంతో కొడగాని చిన్న వీరయ్య మృతి



పూలమాలవేసి నివాళులర్పించిన సిపిఎం పార్టీ నాయకులు

పాలకుర్తి మే 31 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలంలోని తిరుమలగిరి మాజీ ఉపసర్పంచ్ కొడగాని మల్లేష్ తండ్రి కొడగాని చిన్న వీరయ్య అనారోగ్యంతో మరణించగా శనివారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వారి పార్థివ దేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మరియు మండల కార్యదర్శి మాచర్ల సారయ్య మాట్లాడుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.సిపిఎం చేసే పోరాటాలకు అండగా నిలిచేవారని గ్రామపంచాయతీ ఎన్నికల్లో మల్లేష్ గెలుపు కోసం తీవ్రంగా కృషి చేశారని నిత్యం ప్రజా ఉద్యమాలను ప్రోత్సహించేవాడని. భూ పోరాటాలు, కూలిపోరాటాలు ప్రజా ఉద్యమాల్లో తన కుమారుడిని ప్రోత్సహించే వాడని వారన్నారు. ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల జీవితాల్లో మార్పు కోసం అమరవీరుల స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని. భూమికోసం. భుక్తి కోసం. పీడిత ప్రజల విముక్తి కోసం ఎర్రజెండా నేతృత్వంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కాలం నుండి నేటి వరకు గ్రామాలలో ప్రజలు పడుతున్న అనేక సమస్యల పైన స్పందించి పోరాడే పార్టీ సిపిఎం పార్టీ అని. రైతాంగ సాయుధ పోరాటానికి నాంది పలికిన గడ్డ పాలకుర్తి ప్రాంతమని. భూస్వాములకు దొరలకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర ఎర్రజెండాకు దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సోమసత్యం, ఏదునూరి మదార్, మాసం పెల్లి నాగయ్య,మూస్కు ఇంద్రారెడ్డి, బెల్లి సంపత్, తోట రాజు, వెంకన్న, వారి కుటుంబ సభ్యులు రామ నర్సమ్మ, కొడగాని మల్లేష్, హైమావతి, ఉప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ కిరాణం జనరల్ స్టోర్స్ ను ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి





పాలకుర్తి మే 31 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో చారగొండ్ల భరత్ కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మీ కిరాణం %ఽ%జనరల్ స్టోర్స్ ను పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంట్లోకి ఈ చిన్న వస్తువు కావాలన్నా వెంటనే మనం కిరాణం దుకాణం వెళ్లి తెచ్చుకుంటాం. ఇంట్లోకి కావలసిన నిత్యవసర సరుకులతో పాటు చాలా వస్తువులు ఈ కిరాణం షాపుల్లో లభిస్తాయని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి,దేవస్థాన మాజీ చైర్మన్ చిలివేరు కృష్ణమూర్తి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్, కిరాణా వర్తక సంఘం మండల అధ్యక్షుడు బోనగిరి కృష్ణమూర్తి,జిల్లా ఆర్యవైశ్య సేవాదళ్ అధ్యక్షుడు నాగమళ్ళ సోమేశ్వర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాపాక రఘు, యువజన ఆర్యవైశ్య సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్, జిల్లా నాయకులు బోనగిరి విద్యాసాగర్, మండల యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చారగొండ్ల శివ,ఆరూరి రవి,పట్టణ పార్టీ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్య,పాలకుర్తి మాజీ సర్పంచ్లు వీరమనేని యాకాంతరావు,బక్క పుల్లయ్య,ఎండీ మదర్,గగ్గిళ్ల ఆదినారాయణ,బొమ్మగాని భాస్కర్,లావుడ్య భాస్కర్,పెనుగొండ రమేష్, ఎండీ సలీం, గాదెపాక ఎల్లయ్య, బైకాని ఐలేష్, మెలుగురి యాకయ్య,నలమాస రమేష్,బొమ్మిశెట్టి ఎల్లేష్ మరియు కిరాణవర్తక సంఘం నాయకులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.